THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్య చరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మద రాసు 1.

ఆంధ్రపత్రిక

వినోబా వారి ఆంధ్ర, సీడెడ్, నైజాం లలో
స్త్రీ సాహసము
విజయవంతముగా ప్రదర్శింపు బడుచున్నది

Regd. No M, 5745 సరిపుటం 38 సంచిక 132 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO ఆదివారం 12-8-1951 వెల 2 అణాలు, హోల్ 0-2-4

కాంగ్రెస్ అధిష్ఠానవర్గంనుండి వైదొలగడానికి నెహ్రూ నిర్ణయం

కార్యవర్గం, ఎన్నికలసంఘ సభ్యత్వాలకు రాజీనామా

శనివారంనాటి కార్యవర్గ సమావేశంలో కారణాల వివరణ

ముందు కార్యక్రమంపై నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11: కాంగ్రెస్ అధిష్ఠానవర్గం నుండి తాను వైదొలగ సంకల్పించుకున్నానని, ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ నిన్న కాంగ్రెస్ అధ్యక్షునకు వ్రాశారని రూఢిగా తెలుస్తున్నది. పండిట్ నెహ్రూ నేటి కార్యవర్గ సమావేశానికి హాజరై 40 నిమిషాలు మాత్రమే ఉండి వెళ్ళిపోయినారు.

కాంగ్రెస్ కార్యవర్గంనుండీ, కేంద్ర ఎన్నికల సంఘం నుంచీ తాను రాజీనామా నివ్వదలదడానికిగల కారణాలను పండిట్ నెహ్రూ నేడు కార్యవర్గ సభ్యులకు వివరించినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెస్ అధ్యక్షునికి పండిత నెహ్రూ వ్రాసిన లేఖలోని అంశము లేవో తెలియలేదు. కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులను మార్చాలనే వాంఛను పండిత నెహ్రూ వెలిబుచ్చినట్లు పి. టి. ఐ. కి. కొంగుపూడు సమావేశ సమయమున వదంతులు వ్యాపించి వుండెనని పాత్రికులకు తెలిసివున్నది. పండిత నెహ్రూ కాంగ్రెస్ అధ్యక్షునికి వ్రాసిన కట్టకడపటి లేఖ కొంగుపూడు పరిషత్తుశాల పర్యవసానమే అని నిర్ణయింపబడుతున్నది. కాంగ్రెసునుండియు మంత్రివర్గమునుండియు రఫీఅహమ్మద్ కిద్వాయ్‌గారు రాజీనామా నిచ్చిన తర్వాతి ప్రముఖ కాంగ్రెస్ నాయకులు చేసినవిమర్శలే కాంగ్రెస్ కార్యవర్గము నుండి నెహ్రూగారు రాజీనామా నివ్వగోరుటకు కారణమని అభిజ్ఞవర్గాలవారు తలచుచున్నారు.

కార్యవర్గ సమావేశం

పండిత జవహర్‌లాల్ నెహ్రూ కార్యవర్గానికి రాజీనామా నిస్తాడన్న వార్తవల్ల ఏర్పడిన నిస్తబ్ధతతో కూడిన వాతావరణంలో నేటి ఉదయం కాంగ్రెస్ కార్యవర్గం కిష్కింధ కాండ అనే ఏ. ఐ. సి. సి. కార్యాలయంలో సమావేశమైంది.

కార్యవర్గసభ్యులతోపాటు ఆహూతులైన పెద్దలలో చాలామందిగూడా

(2-వ పేజీ చూడుడు)

మౌలానా ఆజాద్ రాజీనామా

న్యూఢిల్లీ, ఆగస్టు 11: కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గ సభ్యత్వానికి, కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు, కేంద్ర ఎన్నికల సంఘాల సభ్యత్వాలకు రాజీనామా సమర్పించడానికి నిశ్చయించినట్లు మౌలానా అబుల్ కలాం ఆజాద్ నేటి ఉదయం కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టాండన్‌కు తెలియపరిచారు.

ఉత్తరప్రదేశ్ చక్కెర వ్యాపారులకు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిత్వం

ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఒప్పందం కుదుర్చుకున్నట్లుఆరోపణ: కోశాధికారిఖండన

న్యూఢిల్లీ, ఆగస్టు 10: ఎన్నికలలో పంచదార మిల్లుల యజమానులు నిలిచే విషయమై యు. పి. ఆహార మంత్రి శ్రీ పి. బి. గుప్తా, యు. పి. కాంగ్రెసు కమిటీ కోశాధికారి, యు. పి. పంచదార మిల్లుల యజమానుల మధ్య చేసుకొన్న ఏర్పాట్లను గూర్చి చర్చించాలని పండిత హృదయనాథ కుంజ్రూ నేడు పార్లమెంటులో ఒక విరామ తీర్మానాన్ని ప్రతిపాదించగా అప్పుడు స్పీకరు హాలంలో వున్న డిప్యూటీ స్పీకరు బానిని త్రోసివేశారు.

ఈ విషయాన్ని గూర్చి శ్రీ రామ్ సాధగోయెంకా వేసిన ప్రశ్నను తాను ఆమోదించి వున్నానని, అందువల్ల ఇక ఇప్పుడు ఈ విరామ తీర్మానం అనవసరమని, అదీకాక, ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయము కేవలం రాజధానినుగూర్చి పార్లమెంటులో చర్చించడం అంత సబబు కాదే కాబట్టి డిప్యూటీ స్పీకరు రూలింగు ఇస్తూ అన్నారు.

కుంజ్రూ: ఇది ఎన్నికలకు సంబంధించిన విషయం. అది మన అజ్ఞాయిత్రీలో వున్నాయి. ఎన్నికలను సత్యంగా జరిపించవలసిన బాధ్యత పార్లమెంటు మీద వుంది. అధికారుల వల్ల దీని నిగూర్చి ఇప్పుడు చర్చించవచ్చునని నేను భావిస్తున్నాను.

డిప్యూటీ స్పీకరు: నేను విచారిస్తున్నాను. లోకసభ్యులు వున్నారు. అయినా, మీరు ఎత్తిన విషయాన్ని చర్చించడానికి ఇది తగిన ప్రదేశం కాదనే నా అభిప్రాయం.

కృష్ణానీ ప్రసంగం

ఇదే విషయాన్ని గూర్చిన ప్రస్తావనే ఆచార్య కృష్ణానీ నేడు పార్లమెంటులో రాష్ట్రపతి ఉపన్యాసంమీద జరిగిన చర్చలో మాట్లాడుతూ తెచ్చారు. యు. పి. లో కొందరి మంత్రులకు, పంచదార పారిశ్రామికులకు మధ్యజరిగిన సమావేశాన్ని గూర్చి చర్చిస్తూ, అయన ఒక వ్యాపారసంస్థతో సంబంధంవున్న ఒక వ్యక్తివ్రాసిన పత్రికలలోనుండి ఇందుకు సంబంధంవున్న కొన్ని వాక్యాలనుఉదృతిపరచి చదివి పార్లమెంటుకు వినిపించారు. యు. పి. మంత్రి శ్రీ పి. బి. గుప్తా పంచదార పారిశ్రామికులతో మాట్లాడుతూ, ఫాసిస్టుగా ప్రజాదరణము, సచ్ఛీలము గల్గివున్న పారిశ్రామికులను ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగా నిలుపుటమగూర్చి ఆలోచించడం జరుగుతుందని హామీ ఇచ్చినట్లు, ఈ పత్రికలలో అవ్యక్తి వ్రాశాడు. ఇక ప్రభుత్వం పంచదారమీద 100, 150, పరపెంటు లాభాన్ని ఎందుకు తీసుకోనిస్తున్నదో ఇందువల్ల సభ్యులకు వ్యక్తం కావడంలేదా అని ఆచార్య కృపలానీ అడిగారు.

శ్రీ పి. బి. గుప్తా ఖండన

లక్నోలో పత్రికా విలేఖరులకు తన్నుకలుసుకొని, ఈ విషయమైప్రశ్నించగా శ్రీ పి. బి. గుప్తా తనకు, యిట్టి యేర్పాట్లలో ఏమీ సంబంధంలేదు. నేను అట్టిఒప్పందాలేమీ చేసుకోలేదు. హామీలేమీ ఇవ్వలేదుఅన్నాడు. ఈ ఆరోపణను ఖండిస్తూ, పండిత పంజ్రూవంటివ్యక్తి, ఇట్టి ఆరోపణ చేయడమే తనమనస్సుకు మహాకష్టాన్ని కల్గిస్తున్నదని విశదంచేశాడు.

ఎన్నికలయొక్క పవిత్రతాన్ని నిలపడానికి వారికి ఎంతకాపట్రయంగా ఉందో, వారు గూడా అంతే కాపట్రయం ఉంది. అయితే, కొంత మంది మనుష్యులకు ఇతరులను అప్రతిష్ఠపాలు చేయాలని యథార్థాలను వక్రంగా చూపెడుతూ వుంటారు. కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించే అధికారం వారికుంది. కేంద్రపార్లమెంటరీ బోర్డువారిది. ఇది అందరికీ తెలిసిన విషయమే అని అయన అన్నారు.

పాకిస్థాన్ పైఆర్థికఆంక్షలుప్రయోగించాలని డా. ముఖర్జీ సూచన

అధ్యక్షుని ప్రసంగంపై పార్లమెంటు చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 10: పాకిస్తాన్ ఇండియా మీద జిహాద్ ప్రచారాన్ని చేస్తున్నదికాబట్టి, దానిమీద ఆర్థికమైన ఆంక్షలను విధించడం మంచిదని డా॥ శ్యామ ప్రసాద్ ముఖర్జీ నేడు పార్లమెంటులో రాష్ట్రపతి ఉపన్యాసంమీద జరిగిన చర్చలో ఉద్ఘాటించారు.

శ్రీ డా॥ ముఖర్జీతోపాటు త్రికరంగా గూడా దేశం దురాక్రమణను ఎదుర్కొనవలసిన స్థితిలో ప్రజలంతా ఒక్కటిగా నెహ్రూ ప్రభుత్వానికి అండగా నిలవగలరని, ఇందులో పార్టీ విభేదాలు అంటూ వుండవని స్పష్టంగా ప్రకటించారు.

కాశ్మీర్‌మీద పాకిస్తాన్ దండయాత్రకు దిగితే, అది ఇండియామీద యుద్ధానికి దిగినట్లే భావించబడుతుందని నెహ్రూ విస్పష్టం చేయడం చాలా ఉచితంగా వున్నదని డా॥ ముఖర్జీ అన్నారు. కాశ్మీర్‌పట్ల చూపుతున్నటువంటి ఉత్సాహంతో శీఘ్రాన్ని బెంగాలు కాందిశీకుల వ్యవహారాన్ని గూడా పరిష్కరించడానికి ప్రధాని పూనుకోవలసిన అవసరం వున్నదని అయన హెచ్చరించారు.

బకరఅలీమీర్జా (హైదరాబాదు) మాట్లాడుతూ, విదేశీ పత్రికల వారికి ఇండియా ముస్లింల స్థితిగతులను గూర్చి అనవసరమైన ఆందోళన ఎందుకు పడుతున్నదో, అర్థం చేసుకుంటామన్నా అర్థం కాకుండా వున్నదన్నారు. ఇండియాలో ముస్లింలు పెద్దఉద్యోగాలలో వున్నారు. పాకిస్తాన్‌లో ఒక్క హిందూగాని, ఒక్క సిక్కుగాని, ఒక క్రైస్తవుడుగాని, ఒకపార్సీగాని, ముఖ్యమైన ఉద్యోగాలలో ఎక్కువగా వున్నారేమో ఈ పత్రికలవారు తెలుసుకోవలెనని సూచించినట్లు అయన తెలిపారు.

ప్రభుత్వం హిందూకోడు బిల్లును పూర్తిగా ఉపసంహరించవన్నా ఉపసంహరించుకోవాలి; లేదా వివాదగ్రస్తములు వానివిషయాలను ఇప్పుడు అంగీకరించి ఎన్నికలు అయినతర్వాతి తక్కిన అంశాలనుగూర్చిన విచారణకు దిగాలి. అని శ్రీ పేజ్ గోవిందదాస్ కోరారు. కాని శ్రీమతి రేణుకాజీ హిందూకోడు బిల్లును ఈ పార్లమెంటులోనే ఆమోదింపబడుటమంచిదని వాదించారు.

శ్రీ నిధ్వా కంట్రోళ్లను క్రమంగా తగ్గించడం యోగ్యమని సూచించారు. ఆచార్య కృపలానీ ఎన్నికలు సవ్యంగా జరిగేటట్లు మారాలని కోరుతూ, కొన్ని రాష్ట్రాలలో ఈ విషయంలో జరుగుతున్న, కన్పిస్తున్న అక్రమాలను తీవ్రంగా ఖండించారు.

చివరగూడా రాష్ట్రపతి ఉపన్యా

(2-వ పేజీ చూడుడు)

జపాన్ శాంతిసంధి

కొత్తముసాయిదా తయారు

వివిధదేశాల్ల ఆక్షేపణలకు అనుగుణంగా సవరణలు

వాషింగ్టన్, ఆగస్టు 10: అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ప్రత్యేక ప్రతినిధి జాన్ ఫాస్టర్ డల్లస్ జపాన్ శాంతి సంధి విషయంలో ప్రస్తుతం కొత్త ముసాయిదా తయారు చేస్తున్నారు. బ్రిటన్ అమెరికాలు కిందటి నెలలో వివిధ దేశాలకు అందచేసిన ముసాయిదాలోని కొన్ని పరతులవల్ల దాదాపు 12 రాజ్యాల వరకు తమ ఆక్షేపణ తెలియ పరచినవి. ఆ దేశాల ఆక్షేపణలకు అనుగుణంగా కొన్ని సవరణలు చేసి, వాటితో సమాధాన పరచే ప్రయత్నంలో కొత్తముసాయిదా తయారు చేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమం ఈ వారాంతానికి పూర్తి కావచ్చునని డల్లస్ ఆశిస్తున్నట్లు ఇక్కడి అధికారులు తెలుపుతున్నారు. ఏదైనా వచ్చేవారం లోగా ఈ కొత్త ముసాయిదాను జపాన్ శాంతిసంధితో సంబంధమున్న వివిధ దేశాలకు పంపడం జరుగదని తెలుస్తున్నది.

ఫ్రెంచి జాతీయ శాసనసభ విమర్శ

పారిస్, ఆగస్టు 10: ఫ్రెంచి జాతీయ శాసనసభ విదేశాంగ వ్యవహారాల సంఘం ఈరోజున జపాన్ శాంతిసంధి ముసాయిదాను తీవ్రంగా విమర్శించినది. ఈ సందర్భంలో గాలిస్టుపార్టీ ప్రతినిధి ప్రధాన పెట్టిన తీర్మానంలో ఇలా ఉన్నది: "పసిఫిక్ ప్రాంతంలో రాజకీయం గానుమర్దికంగానుబ్రహ్మాండి

(2-వ పేజీ చూడుడు)

ఇండియా గవర్నమెంటు
1958 సం॥ పు 3½% ఋణము
రు 50 కోట్లకు (దాదాపు) పరిమితము
చేయబడినది
1951 ఆగస్టు 20 వ తేదీ ప్రారంభమై
1951 ఆగస్టు 22 వ తేదిగాని, తెలుపకుండనే
అంతకు ముందుగాగాని ముగింపబడును
జారీచేయు ధర రు 100/- లకు రు 100/- (పారివల్)
కుంటాలు వగదుగాగాని 1951 54 సం॥ పు
8% ఋణపత్రములుగాగాని తీసుకొనబడును
మార్పుకు వాటాలు చేసిన 1951-54 సం॥ పు
8% ఋణ పత్రములు
కుంటాలింద ప్రతి రు 100/- లకు
రు 100/- (పారివల్) అంగీకరింపబడును
దరఖాస్తులు బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు లందలి రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులలోను ఇండియాలో ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను తీసుకొనబడును
పూర్తి వివరములకు పైన తెలిపిన యే ఆఫీసులకైనను, బ్రాంచీలకైనను, ట్రెజరీలకైనను వ్రాసి తెలిసికొనవచ్చును

ట్రక్కులు, బస్సుల యజమానులు
దయచేసి గమనించండి
మీ టైరుల రీకండిషనింగ్, మరమ్మతు గురించిన ఏ విషయమైనను మాకు తెలుపవచ్చును అరిగిపోయిన మా టైర్లు బాగ పనిచేయునట్లు మీతో చర్చించి సహాయముచేయుటకు, మీ కెట్టి బాధ్యతి లేకుండ, మేము మా నిపుణుని పంపించెదము
సంతృప్తికరమైన సర్వీసుకు
ట్రేడ్ మార్కు
వివరములకు:
కాలికట్ టైర్ రీట్రెడింగ్ కంపెనీ,
కాలికట్ — మలబార్.

బెహరాన్‌లో ఉద్రిక్తతతగ్గిప్రశాంత పరిస్థితులు ఏర్పడుతున్న సూచన

రాజీ సంప్రతింపులు సాఫీగా సాగుతున్నవి: పర్షియా రాజుతో రిచర్డ్ స్టోక్సు సమావేశం

బెహరాన్, ఆగస్టు 10: ఆంగ్లో-పర్షియన్ సంప్రదింపుల ఫలితాలను పర్షియన్ వర్గాలకు తెలియ జేసినందువల్ల అబదాన్‌లోనూ, బెహరాన్‌లోనూ కూడా నేడు పరిస్థితుల తీవ్రత తగ్గిపోయినట్లు పి. టి. ఐ రాయిటర్ విలేఖరి తెలియజేస్తున్నాడు.

పర్షియాలోని బ్రిటిష్ కార్యదర్శి అబదాన్‌లో బ్రిటిష్ ప్రాతినిధ్యానికు ముఖ్య కారకుడుగా బ్రిటిష్ వర్గాల చేత పరిగణింప బడుతున్న వ్యక్తి అయిన హుసేన్ మక్కీ ఇద్దరు సహాయోద్యోగులతో నేడు ఇక్కడికి రావటం చాల ముఖ్యవిషయంగా బ్రిటిష్‌వర్గాలు పరిగణిస్తున్నారు.

కానీ విశ్రాంతికోసం, వైద్యచికిత్సకోసం ఇక్కడికి వచ్చినట్లు మక్కీ తెలుపుతున్నారు.

మూడు రోజులుగా జరిగిన సంప్రదింపులవల్ల తేలిన ఫలితాలు ఇవి అని పర్షియన్ వర్గాలు అందజేస్తున్నారు.

(1) పరస్పర అభిప్రాయాలను తెలుసుకొనుట. (2) సూయెజ్ ప్రాంతాల్లో బ్రిటిష్ పిట్టుండికీ, పర్షియన్ అధికారులకూ మధ్య పొమరస్యాన్ని పెంపొందించటం. (3) సమగ్ర ఒప్పందం కుదిరే ముందుగా, పిలియంతత్వరలో సూయెజ్ రనీదులమీద ఒప్పందం కుదుర్చుకోవాలన్న ప్రతిపాదన చేయటం.

ఆంగ్లో ఇరానియన్ కంపెనీకి పరిహారం చెల్లించే విషయమై సూచనలు చేయవలసినదిగా పర్షియన్ ప్రతినిధులు బ్రిటిష్ ప్రతినిధులను కోరినట్లు తెలుస్తున్నది. నేడు జరిగిన సమావేశమల్లా బ్రిటిష్ ప్రతినిధి వర్గాయనకుడు స్టోక్స్ పర్షియా రాజుతో ఒక గంటసేపు మాట్లాడటమే.

పరిస్థితుల తీవ్రత సడలిపోవటానికి మరొక కారణం బెహరాన్ రేడియోలో ఆంగ్లో ఇరానియన్ కంపెనీని విమర్శిస్తూ చేసే ప్రచారాలు ఆపుదల కావటం. మిగుపు సమస్య ఈ అదను చూసుకుని అమెరికన్ ప్రతినిధి హారిమన్ హోవియట్ పరిసరాల్లోఉన్న ఆజర్‌బైజాన్ రాష్ట్ర రాజధాని తాబ్రీజ్‌కి వెళ్లారు.

ఉభయ ప్రతినిధుల సమావేశం రేపు జరుగుతుంది.

పార్లమెంటు సభ్యుడు ముద్గల్ నడవడి అనుచితం: విచారణ కమిటీ నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 11: బొంబాయి రాష్ట్రంనుంచి పార్లమెంటుకు ఎన్నికయిన హెచ్. జి. ముద్గల్ గారు బొంబాయి బులియన్ ఎక్స్ఛేంజితో జరిపిన లావాదేవీలను పరిశీలించటానికి పార్లమెంటు నియమించిన ప్రత్యేక కమిటీ నివేదిక నేడు పార్లమెంటుకు సమర్పించబడినది. అయన ప్రవర్తన పార్లమెంటుగౌరవానికీ, సభ్యులకు ప్రదర్శించవలసిన కట్టుబాటుకూ విరుద్ధంగా ఉన్నట్లు ఆ నివేదిక సూచించినది.

ప్రొ॥ కె. టి. షా ఈ నివేదికను సమర్పించారు.

బొంబాయి బులియన్ ఎక్స్ఛేంజి దగ్గర 20 వేల రూపాయలను తీసుకొని, పార్లమెంటులో ఆ సంస్థను సమర్థిస్తూ ప్రచారం చేయటానికి ముద్గల్ అంగీకరించారనీ, ఆ పని కొరకు యీ రూపాయలను అయన తీసుకొన్నారనీ, ఆరోపించబడినది. బులియన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎసోసియేషన్ సమావేశం ఒక జాబితాలో కూర్చాడుతూ 'ఈ వ్యవహారం'లో ముద్గల్ గారు పని చేస్తున్నారనీ, మంత్రులతోను, పార్లమెంటు సభ్యులతోను తనకు ఇంటర్వ్యూలను ఏర్పాటు చేస్తున్నారనీ వెల్లడించినట్లు కూడా చెప్పబడినది.

పరిశీలన జరిపిన మీదట కమిటీ క్రింది అభిప్రాయాలకు వచ్చినది.

"1951 మార్చి 9 వ తేదీకి తరువాత 'హెచ్. జి. ముద్గల్ పబ్లిక్‌వర్క్స్'

(2 వ పేజీ చూడుడు)

గోదావరివరదల్లోభద్రాచలం మునిగిపోయే ప్రమాదం

ఏజెన్సీ ప్రాంతంలో విశేషభాగానికి ముంపు

భద్రాచలం, ఆగస్టు 11: గోదావరినది మహోగ్రతంగా పొంగి ప్రవహిస్తున్నందున మరి 12 గంటల్లో భద్రాచలం నీట మునిగిపోయే ప్రమాదం ఏర్పడింది. ఇప్పటికే పట్టణశివార్లు, చాకలిపేట మునిగిపోయాయి. వరద ఉద్ధృతం, వెంటనే తగ్గకపోతే యిక 12 గంటల్లో పట్టణం పూర్తిగా మునిగిపోవచ్చు.

మొన్న గురువారంనాటి తెల్లవారుఝామున ఆరంభమైన వరదలు అంతకంతకూ హెచ్చుతున్నాయి. నేటి ప్రదయంకూడా వరద నీటితోపాటు అడవిమాకులు విస్తారంగా కొట్టుకొస్తున్నందువల్ల, వరదదెబ్బ యిప్పట్లో తీసే ఆశకూడా కన్పించటంలేదు.

దుమ్ముగూడెం ఎగువన పెబ్రిగ్రాఫ్ స్థంభాలు మునిగిపోయి పున్నందున తెంతిమార్గాలు స్థభించి పోయాయి. వరదనీరు చుట్టుముట్టిన, ఏజెన్సీ ప్రాంతానికి బయటి ప్రపంచంతో సంబంధం పూర్తిగా తెగిపోయింది. 3 వేల ఎకరాల పునాస పంటతోసహా మొత్తం 5 వేల ఎకరాలపంట నాశనమైంది. ఒక్క ఫెర్రీలాంచిక్కప్ప, మరి ఏ పైపుకు వెళ్ళే లాంచీకూడా పనిచేయటం లేదు. ఈ ఫెర్రీసేవా అతి జాగ్రత్తతో రోజుకు రెండేసార్లు నడుపుతున్నారు. (స్వ. వి.)

పోలవరం తాలూకాలో వరదలు

పోలవరం, ఆగస్టు 7: ఈ తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు ప్రతిపాదిత భయంకరం రంగాచార్యులు గారి లేఖ తెలుపుచున్నారు: "ఈ మధ్య పరిసిన అనావృష్టివల్లనూ యీ తాలూకాలో ఉద్భవించు భూములన్నీ జలమయమైపోయినవని కొట్టాడ, జల్లేరు మొదలైన కొండవాగులుపొంగుటచేతనూ దాదాపుగా కట్టుబడినవి. ముఖ్యముగా జల్లేరువరదలవల్ల, తాడువాయిపద్ద ఉన్నవంతెనమక్కలైనది. ఈవంతెన నిర్మించి ప్రభుత్వంహామీ పొందుట విశేషంగా ధనం వ్యయపరచాలి ఇప్పటికైనవిలైనదేశంలో జల్లేరుకుపలం తెనకట్టడం చాలా అవసరం."

మీనవిల్లూరు నుంచి తెమ్మరాజు బాపిరాజుగారిలా తెలుపుతున్నారు: "మురుగునీరు తీసి వారం దిరుగకముందే మళ్లీ యనమదుర్రు కాల్వ తన్నవలన ప్రారంభమైనాయి. ఇదివరకు వరదల్లో మిగిలిన శేషమేమైన ఉంటే, యీ వరదలలో పూర్తిగా తుడిచిపెట్టుకొనిపోయింది. మీనవిల్లూరుకు అతి సమీపగట్టున రామచంద్రపురం మరియు వాడల మధ్య పెద్ద గండి పడి తీవ్రనష్టం కల్గించింది. మూడు జాలరు వందల యిండ్లు పోయి ప్రజలు నిరాశ్రయులైనారు. జీవితగతి జాయకులు, ప్రభుత్వోద్యోగులు యీ ప్రాంతంలో పర్యటించి దుస్థితి తెలుసుకోవాలని మనవి.

పశ్చిమ గోదావరిజిల్లా రైతులకు విజ్ఞప్తి

పోలమూరు నుంచి కలిదిండి సుబ్బరాజుగారు పశ్చిమ గోదావరి జిల్లా రైతులకు ఈ దేశంలో ఒక విజ్ఞప్తి చేస్తూ, జిల్లాలో యిటీవల కట్టాలవల్ల వరదలవల్ల ఎంతనష్టమైనదీ అతిశయోక్తి లేకుండా వివరాలను తయారుచేసి ప్రభుత్వానికి నివేదించుటకు తక్షణం ఒకకమిటీ యేర్పడాలని, ఆ కమిటీలో అనుభవజ్ఞులైన రైతులు, రిటైర్డ్ సూపరింటెండెంటు ఇంజనీరు, రిటైర్డు రెవిన్యూబోర్డు సభ్యులు ఉండెడిలా మంచిదని సూచించారు. ఈ కమిటీ ఆయా ప్రాంతాలలో పర్యటించి, ఈ కష్టాలకుగల కారణాలు జాతీ నివారణోపాయాలను వివరిస్తూ, ఖరీఫ్ మేలు, ఎర్రకాల్వ, తమ్మిలేరు మొదలగు వాటికి రిజర్వాయర్లు లేక అనకట్టలు కట్టవలసిన అవసరాన్ని ప్రభుత్వానికి నివేదించ తలపెట్టినదని సుబ్బరాజుగారు కోరుతున్నారు.

భీమవరం నుంచి తంతుయూతి జానారాయణ రాజుగారు, పశ్చిమగోదావరి జిల్లాలో వరదలవల్ల కలిగిన నష్టాలు విపరీతంగా ఉన్నదని తెలుపుతూ, యేటేటా యీ ప్రమాదం కాకుండా అరికట్టుటకు కాల్వలుమరమ్మతులు, యాత్ర కాల్వలనుండా వచ్చేవరదలు చెల్లాలో పడకుండా ధవళేశ్వరము అనకట్ట దిగువకు తీసుకునిపోయి అక్కడి గోదావరిలో కలిసేట్లు చేయాలని సూచిస్తున్నారు.

ఇండియాకు కొత్త అమెరికన్ రాయబారి?

వాషింగ్టన్, ఆగస్టు 10: కెనుక కనెక్టికట్ రాష్ట్ర గవర్నరుగా పని చేసిన చెస్టర్ బౌల్స్‌ను ఇండియాలో అమెరికన్ రాయబారిగా నియమించాలని ప్రెసిడెంటు ట్రూమన్ ఆలోచిస్తున్నట్లు అభిజ్ఞవర్గాలు తెలియజేస్తున్నారు. అయితే బౌల్స్ అప్పుడే ఉద్యోగానికి అంగీకరించిరన్న వార్తలను అధికారవర్గాలు ఖండిస్తున్నారు.

అమెరికా నౌకాదళ సేనాని రాక

వాషింగ్టన్, ఆగస్టు 10: అమెరికా మధ్యప్రాచ్య నౌకాదళ సేనాని రియర్ అడ్మిరల్ హారీస్ కాల్డ్‌వెల్ బొంబాయిలు సందర్శించనున్నట్లు ప్రకటించబడింది.

కరాచీకి అయనఆగస్టు 16వ వస్తాడు. 21వ తేదీవరకు కరాచీలోవుండి 23వ బొంబాయి చేరుకుంటారు. బొంబాయిలో అయన 28 వ తేదీ వరకు ఉంటారు.

ఆంధ్రదేశమంతట అతి త్వరలో విడుదల
రెహనా నజీర్‌ఖాన్ నిగార్
సంగీతం రామచంద్ర
పాటలు సంతోషి
సౌదాగర్
పూర్ణారిలీజు

గంటల పంచాంగం

ఖర సం॥ శ్రావణ శు॥ దశమి
1951 సం॥ ఆగస్టు 12 ఆదివారం
అ॥ దశమి రా 12-6 అనూ ప 8-39
వర్జ్యం ప 1-59 ఉ 8-7 వ.
శు॥ ఏకాదశి ఆగస్టు 13 సోమవారం
పా॥ ఏకాదశి రా 9-8 శ్రే ఉ 6-34
మూ॥ తె 4-30 వర్జ్యం ప 2-49 ఉ 8-17 వ.

ఆంధ్రపత్రిక

ఒక్క లేయని యొకరికింకి పనిపని,
యత్నియము తన మనంబున కగు ఆ
కొడంతి నవనేయుటకునిలో పరాయణమ
కనకమస్మకతమం కెంకి. (మహాకవి కవి)

ఖర సం॥ శ్రావణ శు॥ దశమి
ఆదివారం

నెహ్రూ సంకల్పం

"ఇప్పటికీ ముప్పయి సంవత్సరాలుగా నేను కాంగ్రెస్‌లో ఉంటున్నాను. ప్రపంచంతో సంబంధం వదులుకొని, ఏ హిమాలయపర్వతాలకో పోయి ముక్కు మూసుకుకూర్చుందామనే ఆలోచన నాకు లేదు. జీవితాంతంవరకూ యథాశక్తి కాంగ్రెస్‌కు, దేశానికి సేవ చేస్తూనే ఉంటాను." అని ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ గురువారం ప్రకటించారు. కాని తెల్లవారేసరికి వారా నిర్ణయాన్ని మార్చుకున్నట్లు కన్పిస్తుంది. కాంగ్రెస్ కార్యవర్గంనుంచీ, కేంద్ర ఎన్నికల సంఘంనుంచీ వైదొలగదలచినట్లు కాంగ్రెస్ అధ్యక్షునికి తెలియజేశారు. ప్రధాన మంత్రిగాను, కాంగ్రెస్ ప్రాథమిక సభ్యుడుగాను మాత్రం ఉంటారు. కాంగ్రెస్‌ను వదలిపోయినవారందరూ కాంగ్రెస్‌ను బలహీనపరచారని పండిట్ నెహ్రూ గురువారంనాడు ఢిల్లీ సమీపంలో జరిగిన సభలో ఉపన్యసిస్తూ విమర్శించారు. కాని తాము అధిష్ఠానవర్గంనుండి వైదొలగడంవల్ల కాంగ్రెస్ ఇంకా బలహీనమౌతుందనివీరు గ్రహించలేదు!

కాంగ్రెస్‌ను సంస్కరించడానికీ, కాంగ్రెస్ వాదుల మధ్య ఐక్యత సాధించడానికీ తాను తీవ్ర తీసుకుంటున్నట్లు పండిట్ నెహ్రూ తన చర్యపై కాగల వివరణలకు సమాధానమనుకోవచ్చును. అట్టి సమాధానము సహేతుకముగ కన్పించదు. ఇప్పటివరకు పండిట్ నెహ్రూ రాజీనామా సంకల్పమునకు ముఖ్య కారణాలు ఏవో చెల్లడి కాలేదు. కారణాలు ఏవైనప్పటికీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఎన్నికలకు సన్నద్ధం కావలసి ఉన్న ఈ సమయంలో వారు ఈ నిర్ణయానికి రావడం అత్యంత శోచనీయం. పండిట్ నెహ్రూ తీసుకున్న చర్య వారికి గౌరవప్రదం కాదు. దేశానికి ప్రమాదకరం.

అఖిలభారత కాంగ్రెస్ సంఘం, అధ్యక్ష స్థానంలో ఎవరు వున్నప్పటికీ ప్రధానమంత్రిగా పండిట్ నెహ్రూ అనుసరిస్తున్న విధానాలను, వారు చేస్తూ వచ్చిన ప్రతిపాదనలను అక్షరాలా ఆమోదిస్తూనే ఉంది. 'మాకు కాంగ్రెస్‌తో నిమిత్తంలేదు' అని వెళ్ళిపోయినవారి వెంటబడి, వారిని తిరిగి కాంగ్రెస్‌లో చేర్చడానికి వీలుగా ఒక తీర్మానం చేయవలసిందిగా పండిట్ నెహ్రూ కోరితే, తనకు గౌరవభంగమని కూడా అనుకోక అఖిల భారత కాంగ్రెస్ సంఘం బెంగుళూరులో సమావేశమైనప్పుడు మరొక 'బహిష్కృత' తీర్మానాన్ని చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వాల గతకృషిని సమీక్షిస్తూ, ముందు అనుసరించవలసిన కార్యక్రమాన్ని సూచిస్తూ ప్రధాన మంత్రి తయారు చేసిన నివేదికను యథాతథంగా ఆమోదించింది. పండిట్ నెహ్రూ సూచించిన విధంగానే కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను అంగీకరించింది. పండిట్ నెహ్రూ నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించింది. దాదాపు పండిట్ నెహ్రూ ఎప్పుడు ఏం కావాలంటే అఖిల భారత సంఘం అదల్లా ఇస్తూనే వుంది.

అయినా కాంగ్రెస్ కార్యవర్గంనుంచీ, కేంద్ర ఎన్నికల సంఘంనుంచీ వైదొలగడానికి వారు తీర్మానించుకున్నారు. కాంగ్రెస్ తీర్మానాలను అమలు జరపడంలో అఖిలభారత కాంగ్రెస్ సంఘ కార్యాలయం అనుసరిస్తున్న విధానం తృప్తికరంగా లేదని, అందుకే తాను ఈ పదవులకు రాజీనామా ఇస్తున్నానని కార్యవర్గానికి నిన్న చెప్పినట్లు తెలుస్తున్నది. పండిట్ నెహ్రూ ఈ విషయాన్ని కార్యవర్గానికి నివేదించడానికిబదులు బెంగుళూరులో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ కమిటీకి నివేదించియుండవలసింది. ఆ సమావేశం జరిగే నాటికి వారికి అలాంటి అభిప్రాయం కలిగి ఉండకపోతే ఈ నెల రోజుల్లో అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ కార్యాలయం చేసిన ఘోర తప్పిదా లేమిటో బహిరంగంగా ప్రకటించాల్సింది. లేదా కార్యవర్గానికి నివేదించి వాటిపై విచారణ జరిపించాల్సింది. ఏదీ చేయక హఠాత్తుగా కాంగ్రెస్‌లో ఉన్న తమ పదవులకు రాజీనామా నివ్వ సంకల్పించడం బాధ్యతగల నాయకుడు చేయతగిన పనిగాదు.

ఈ పరిస్థితిని తొలగించాలని వారు ఎప్పుడు పట్టబట్టినా వారి అభిప్రాయాన్ని కాదనగల శాసనాలు ఎవరికీ లేదు. టాండన్‌గారూ, వారి కార్యవర్గమూ రాజీనామా ఇస్తేగాని తాము ఇక వ్యవహారం చేయలేమని వారు ఏ అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశంలో ప్రకటించినా వీరి రాజీనామాకు కారణమైన పరిస్థితి అసలు ఏర్పడి ఉండేది కాదు.

కాంగ్రెస్ నాయకత్వం మార్చాలన్నదే వీరి రాజీనామా ఉద్దేశ్యమైతే రాజీనామా ఇవ్వకుండానే ఆ విషయాన్ని ప్రకటించి, అందుకు తగిన ఇతర ప్రయత్నం చేయవలసింది.

పండిట్ నెహ్రూ నిన్నటి కార్యవర్గ సమావేశానికి తన రాజీనామా కారణాలను వివరిస్తూ నాసిక్ సమావేశంనుండీ కూడా ఎ. ఐ. సి. సి. కార్యాలయ వ్యవహార ధోరణి ఆక్షేపణీయంగా ఉంటున్నట్లు అన్నారు. వారు ఈ రెండేళ్ల కాలంలో మూడు కార్యాలయాన్ని వంస్కరించడానికి పండిట్ నెహ్రూ ఏం ప్రయత్నం చేశారు? వారు ఏమైనా ప్రయత్నాలు చేసి వుంటే అవి ఎందుకు విఫలమైనవి? అన్న విషయాలను వారు వెల్లడించి ఉండవలసింది.

ఆ విధంగా పీఠి చేయక కిజ్వాయ్‌గారి రాజీనామాను అంగీకరించిన పదిరోజులకు, కాంగ్రెస్‌నుండి రాజీనామాను ఇచ్చినవారు తమ ఇతర పదవులకు కూడా రాజీనామా ఇవ్వాలని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ సంఘం తీర్మానించిన వెంటనే పండిట్ నెహ్రూ ఈ నిర్ణయానికి రావడంవల్ల వీరి రాజీనామా కొంత దుర్బలమైంది.

ఈ రెండు పదవులకూ రాజీనామా ఇచ్చినప్పటికీ కాంగ్రెస్‌పై తనకుగల భక్తి విశ్వాసాలు ఎంత మాత్రంతగ్గవని పండిట్ నెహ్రూ ఇచ్చిన హామీ నిరర్థకం. ప్రధానమంత్రి నెహ్రూ సహకారాన్ని పొందాలని కార్యవర్గం సాధించకల్గింది ఏమీ ఉండేదు. కాంగ్రెస్‌లో ఉండ కలిగినప్పుడు ఆ సంస్థలోని పదవులలో మాత్రం వీరు ఎందుకు ఉండలేక పోతున్నారు? పండిట్ నెహ్రూ తన నిర్ణయాన్ని మార్చుకోవాలి. పండిట్ నెహ్రూ అలా చేయడానికి అనుకూలమైన పరిస్థితులను కల్పించవలసిన బాధ్యత కాంగ్రెస్‌అధ్యక్షునిమీదకూడా ఉంది

ఇప్పటి కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం తనతో సహకరించక తనకు ప్రతిబంధకాలను కల్పిస్తున్నదని ఆయన భావిస్తే ఆ విషయం స్పష్టంచేసి అధిష్ఠాన వర్గ పునర్నిర్మాణానికి ప్రయత్నించాలి. లేదా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం జరిపి ఈ విషయాలన్నిట్నీ అమూలాగ్రంగా చర్చించి అవసరమైన మార్పులకు కాంగ్రెస్ ప్రతినిధుల ఆమోదాన్ని పొందడం అందరికీ సరియైన మార్గం. ఏమైనా ఇది నిర్ణయం కాదనే ఆశిస్తున్నాం.

విదేశాలలో సైనిక కేంద్రాల నిర్మాణం

అమెరికా ప్రతినిధులసభలో ప్రతిపాదన

వాషింగ్టన్, ఆగస్టు 10: విమాన సైన్య కేంద్రాల నిర్మాణానికిగాను 576,80,00,000 డాలర్లు గ్రాంటు చేయవలసిన అవసరం ఉన్నదని అమెరికా ప్రతినిధులసభ సాయుధ బలాల సంఘాధ్యక్షుడు ఎర్ల్ బిల్స్ ఈ రోజున ప్రతినిధులసభలో చెప్పారు. రష్యాకు ఆటంకాంబులు, వాటిని అమెరికాపై పడవేయడానికి అవసరమైన విమానాలున్న కారణంచేత అట్టి కేంద్రాలు నిర్మించాలని ఆయన చెప్పారు.

పోలెరిస్ యూనియన్ తనశాంతి కాంక్షను క్రియారూపంగా నిలిబుచ్చేటంతవరకు, అయిదు ఆగ్రరాజ్యాలు శాంతిసంధి ఆరుపులోనాలంటూ రష్యా చేసిన ప్రతిపాదనను పరిగణించడానికి వీలులేదని జనరల్ బ్రాడ్లీ ఈ రోజున చెప్పారు.

సెనేట్ విదేశాంగ వ్యవహారాల సంఘం రహస్య సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పినట్లు సెనేటర్ టామ్‌కోవ్లీ ప్రకటించారు. అంతేకాక విదేశాలకు సైనిక సహాయం చేయడానికి 630 కోట్ల డాలర్లు పరిపోవని కూడా జనరల్ బ్రాడ్లీ చెప్పారట.

అమెరికా ప్రతినిధులసభ విదేశాంగ వ్యవహారాలసంఘం ఈ రోజున విదేశ సహాయ కార్యక్రమానికి 784,87,50,000 డాలర్లు గ్రాంటు చేసింది. వచ్చే ఏడాది జూన్ 30 వ తేదిని కూడా ఆర్థిక సహకారసంస్థకు ఇంత మొత్తం గ్రాంటు చేయడానికి 1954 మే 30 వ తేదిని విదేశసహాయ కార్యక్రమాన్ని అంతం చేయడానికి కూడా ఆ సంఘం నిర్ణయించింది.

ఆ సంఘం గ్రాంటుచేసిన మొత్తాన్ని ఈ క్రింద సూచించిన విధంగా కేటాయించడి మైంది:-

ఆసియా, పసిఫిక్ ప్రాంతాలు-77, 87,50,000 డాలర్లు, యూరప్-686, 30,00,000 డాలర్లు, సమీప ప్రాచ్యము, ఆఫ్రికాలు-59 కోట్ల డాలర్లు, లాటిన్ అమెరికా-6,20,00,000 డాలర్లు రక్షణ సాధికారిత్వానికి వలసిన ముడి పదార్థాల ఉత్పత్తికూడా 5,50,00,000 డాలర్లు కేటాయించడమైంది.

భారతప్రభుత్వం రు 50 కోట్ల ఋణం

3% వడ్డీతో జారీచేస్తూ ప్రకటన

బొంబాయి, ఆగస్టు 11: భారత ప్రభుత్వం నేడు 50 కోట్ల రూపాయలకు ఒక ప్రభుత్వఋణాన్ని జారీచేసినది. 3% వడ్డీతో 1958 ఆగస్టు 16 నాటికి చెల్లించబడుతుంది. ఋణపత్రాలు ఆగస్టు 20 తేదీనుంచీ, పూర్తి విలువకు జారీచేయటం ప్రారంభమై 22 తో ముగిసిపోతుంది. 1951-54 సం॥ 3% ఋణపత్రాలు కూడా అంగీకరించబడినవి.

పాకిస్థాన్‌లో యుద్ధ ప్రచారం

బ్రిటిష్ సహాయంతో భారతదేశాన్ని ఆక్రమిస్తామని ప్రగల్భాలు

కరాచీ, ఆగస్టు 11: పాకిస్థాన్ యుద్ధోన్మాదం ఏస్థాయిలో వుందో, దాని వివిధమైన ప్రచారం ఏధోరణిలో సాగుతోందో తెలుసుకోడానికి అవ్వాం తూర్పు పాకిస్థాన్ పత్రికల్లో పాకిస్థాన్ నుంచి వెలువడుతున్న కరపత్రాలను పరిశీలిస్తే వ్యక్తమైపోతుంది.

ఈ కరపత్రాలు బెంగాలీ భాషలో వున్నాయి. పాకిస్థానకు ప్రమాదం అన్న మనుటంతో ఇవి అచ్చువేయబడినాయి. మనం ఇండియామీద దాడి చేయాలి. హిందువులను ఓడించాలి. ముస్లింలకు ముక్తి కల్గించాలి. నిద్రమేలుకోండి. రక్తం అర్పించడానికి సిద్ధం కండి. ప్రఖ్యాతులైన ఇద్దరుసేనానులు మన ఈ యుద్ధాన్ని నడిపిస్తారు. ఈ ధోరణి ఈ కరపత్రంలో అంతా నడిచింది.

యుద్ధంచేసే విషయంలో పాకిస్థాన్ తాహతు ఎంతటిదో ఈ కరపత్రంలో వివరించ బడింది. అతి నూతనములైన ఆయుధాలతో మన సైన్యాలు సన్నద్ధీకృతాలు అయివున్నాయి. అన్ని రంగాల్లోను ఒకసారి దూపకాం. మన విమానములు యుద్ధం అన్ని దళాల్లోనూ మనిచేయడానికి సిద్ధంగా వుంది. ఇండియా అంతటిలోను మన చారులు 500 మందిదాకా పనిచేస్తున్నారు. వాళ్లు మంచి సిద్ధహస్తులు.

ఇండియాను మనం జయించేస్తాం, 7 రోజుల్లో భారతదేశాన్ని మింగేస్తాం. ఇది మనకు చాలా అల్పమైన కార్యం. అన్నాము, పశ్చిమ బెంగాలు, మన పాకిస్థాంతం కావడానికి 24 గంటలు గూడా పట్టదు. యుద్ధం ఏతుగణంలో సైనికపరి ప్రారంభం అవుతుంది. అల్లా సంగతిసరే, బ్రిటన్ గూడా మనకు అండగావుంది.

జర్మనీ ఎంతదేశం, దాన్ని మాచి ప్రపంచం గడగడలాడిపోయింది. ఇండియా బలహీనమైంది. జాపిరూటుకోం, అఖిల ఆసియాను మనం గడగడలాడించి వేస్తాం.

పాకిస్థానీల దాడులు

గత ఆరుమాసాల్లో జరిగినట్లు కేస్కార్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 10: గడచిన 6 నెలలలో అమృత్‌సర్ ఫిరోజ్‌పూర్ సరిహద్దున పాకిస్థానీయులు 8 పర్యాయాలు దాడి చేసినట్లు విదేశాంగ శాఖ సహాయమంత్రి డా॥ కేస్కార్ పార్లమెంటులో ఈ వేళ ప్రకటించారు. గ్యానీ గుర్ముఖ్ సింగ్ ముసాఫర్‌గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేస్కార్‌గారు ఈ క్రింది వివరాలు వెల్లడించారు:—

ఈ దాడుల్లో పశువులను మనుష్యులను ఎత్తుకుపోవడం జరిగింది; ఈ అపహరించుకొనిపోబడినవారిని అందర్నీ పశువులిని సహితం భారతీయ అధికారులు మళ్లీ విడిపించి తీసుకు వచ్చారు. ఒకపర్యాయం పాకిస్థానీయులు సరిహద్దువున్న ఒక గ్రామంపై దాడిచేయగా అక్కడి గ్రామరక్షదళంవారు ప్రతిఘటించి వారిని తరిమివేశారు. మరొకపర్యాయం పాకిస్థానీయులు వివాదగ్రస్తమై వున్న ఒక సరిహద్దు ప్రాంతంమీద దురాక్రమణకు దిగారు; ఈ విషయమై ఉభయ ప్రభుత్వాలకు ఉత్తరప్రత్యుత్తరాలు నడుస్తున్నాయి."

"ఇండియా పాకిస్థాన్ల ఒడంబడికను ఉభయత్రా ఎన్ని పర్యాయాలు వ్యతిక్రమించడం జరిగిందో, ఆ వ్యతిక్రమణలకు హేతువులేమిటో వివరించడానికి తూర్పు బెంగాలు అస్సాం ప్రభుత్వాలు కొంతకాలం కిందట కమీషన్లను నియమించారు; ఈ కమీషన్లు చేసిన సిఫారసులను ఉభయ ప్రభుత్వాలు పరిశీలిస్తున్నాయి; ఈ విషయంలో ఆ ప్రభుత్వాలు తీసుకున్న చర్యలను కూడా ఆ సంఘం నిర్ణయించినది.

ఆ సంఘం గ్రాంటుచేసిన మొత్తాన్ని ఈ క్రింద సూచించిన విధంగా కేటాయించడి మైనది:-

ఆసియా, పసిఫిక్ ప్రాంతాలు-77, 87,50,000 డాలర్లు, యూరప్-686, 30,00,000 డాలర్లు, సమీప ప్రాచ్యము, ఆఫ్రికాలు-59 కోట్ల డాలర్లు, లాటిన్ అమెరికా-6,20,00,000 డాలర్లు రక్షణ సాధికారిత్వానికి వలసిన ముడి పదార్థాల ఉత్పత్తికూడా 5,50,00,000 డాలర్లు కేటాయించడమైనది.

నెహ్రూ రాజీనామా

(1 వ పేజీ తరువాయి)

యీ సమావేశానికి పోవలసి వారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్, శ్రీ సి. రాజగోపాలాచారి, పండిత గోవింద వల్లభపంత్, శ్రీ జగ్జీవన్‌రాం, శ్రీ లక్ష్మీ నారాయణ్ సుధాంశు, శ్రీ శధినాథ్ కర్మ, శ్రీ కళా వెంకటరావు, శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీ మోహన్‌లాల్ గౌతం ప్రభృతులైన కార్యవర్గ సభ్యులతో పాటు ఆహూతులు డా॥ పట్టాభి, శ్రీ శంకరరావుదేవ్, శ్రీ అందూభాయ్ దేశాయ్‌గార్లుగూడా యీ చర్చల్లో పాల్గొన్నారు.

పండిత నెహ్రూ సరిగ్గా 8½ గంటలకు కార్యవర్గ సమావేశానికి వచ్చి, ఒక గంటసేపు వుండి వెళ్లిపోయారు. తాను కాంగ్రెస్ కార్యవర్గానికీ, కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుకు ఎందుకు రాజీనామా ఇస్తున్నదీ ఆయన ఈ సందర్భంలో వివరించినట్లున్నూ, అసలు ఇందు నిమిత్తంగానే ఆయన సమావేశానికి వచ్చినట్లున్నూ తెలుస్తున్నది. అయితే ఆయన కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా ఇయ్యలేదు. కాంగ్రెసులో ఆయనకు వుండుకున్న విశ్వాసంలో మార్పేమీ లేదు. కాని కార్యవర్గం వ్యవహరిస్తున్న పద్ధతి ఆయనకు రుచించండం లేదు. అదీకాక కాంగ్రెస్ బహిష్కార తీర్మానాన్ని అనులు జరిపేందుకు తీసుకొన్న విధానాలను కార్యవర్గం అనుసరించడ లేకపోతున్నది. అని ఆయన భావిస్తున్నారు. ఈ అన్ని కారణాలవల్ల తాను కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా ఇస్తున్నట్లు ఆయన ఈ సందర్భంలో స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

నెహ్రూ వెళ్ళిపోయిన అనంతరం కార్యవర్గం, నెహ్రూ రాజీనామావల్ల యు. పి. సి. సి. తీర్మానంవల్ల ఏర్పడిన పరిస్థితిని సూర్పి చర్చించింది.

కాంగ్రెస్ నిర్వహణలో నిర్మాణ కార్యక్రమానికి సంబంధించి వున్న అంశాలను ఆమలు జరపడాన్ని సూర్పి పరిశీలన జరిపేందుకు తాను ఒక ఉప సంఘాన్ని నియమించాలని పేటి ఉదయం కార్యవర్గం నిశ్చయించింది.

ఈ సమావేశం 11½ గంటలదాకా జరిగింది. తిరిగి సాయంత్రం 6 గంటలకు సమాలోచనల ప్రారంభం అవుతాయి.

మరి కొంతమంది, నెహ్రూ రాజీనామా అంగీకరించడం, అంగీకరించకపోవడం, అంతా కాంగ్రెస్ అధ్యక్షుని అధికారంలో వుంది; కార్యవర్గ సభ్యులను నియమించిన వారు ఆయనే గనుక, రాజీనామా సంగతి గూడా మాడవలసింది అయితేనని అంటున్నారు. అయితే, నెహ్రూ రాజీనామావల్ల ఏర్పడే విపరిణామాలు తీవ్రంగా వుంటాయి గనుక, ఈ వ్యవహారాన్నంతా ఏ. ఐ. సి. సి. ముందు వుంచడమే యోగ్యమని తక్కినవారు భావిస్తున్నారు. కార్యవర్గం ఈ విషయాన్ని సూర్పి సాయంత్రం మళ్ళీ చర్చిస్తుంది.

ప్రొద్దున్నుంచి మధ్యాహ్నం 11½ గంటలదాకా తమాయి గంటలసేపుజరిగినచర్చల ఫలితంగాను కార్యవర్గం నెహ్రూ రాజీనామా విషయంలో ఒక నిర్ణయానికి రాలేకపోయింది. ఈ విషయాన్ని సమాలోచించడానికి ఏ. ఐ. సి. సి. సమావేశాన్ని జరపడం యోగ్యమని చాలామంది అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది. పండిత నెహ్రూకు ఈ కార్యవర్గంలో విశ్వాసము లేకపోవడం వల్లనే, ఈ రాజీనామాకు కారణం అయినదని కొందరంటున్నారు. అందువల్ల ప్రస్తుత కార్యవర్గం రాజీనామాఇచ్చి కాంగ్రెస్ వ్యవహారాల బన్నింటినీ, మీరే మోచుకోండని నెహ్రూకుఅప్పగిస్తే, సరిపోతుందని మరికొందరు సూచిస్తున్నారు. ఏదైనాసరే, ఏ. ఐ. సి. సి. వి సమావేశపరచి, దాని అభిప్రాయం ఎట్లావుంటే, అట్లా నడవడమే మంచిదని, అధికసంఖ్యాకుల భావనగా కన్పిస్తున్నది. అది రాజీనామా ఇవ్వమంటే ఇవ్వడం, వద్దంటే మానడం కార్యవర్గం ఇదిగా వుండాలన్న భావం ఇప్పుడు ద్యోతకమైనట్లు తెలుస్తున్నది.

ఇవ్వాళ్లకుదయం జరిగిన ఈచర్చలన్నీ మూడాబాజీలవర్చలుగామాత్రమే పరిగణించ బడుతున్నాయి. లేపు సాయంత్రానికిగాని ఈ విషయంలో కార్యవర్గం ఒక నిర్ణయానికి రాకపోవచ్చునని అనుకుంటున్నారు. ఇవ్వాళ్ల సాయంత్రం డా॥ బి. సి. రాయ్ వస్తారు. ఎట్టి నిర్ణయం తీసుకునేముందైనా, ఆయనతో సమాలోచించాలని కార్యవర్గం భావిస్తున్నట్లు వుంది. కిజ్వాయ్ వ్యవహారంలో డా॥ రాయ్ నెహ్రూతో చెంగుకూడుకు, ఢిల్లీలోనుగూడా సమాలోచనలు చాలా సార్లు జరిపివున్నారు. అందు ఇప్పుడుగూడా జాయకులమధ్య అట్టి సమాలోచనల జరగడంయొక్క అవసరం, ఏదోఒక పరిష్కారమార్గాన్ని కనిపెట్టవలసిన అవసరం గుర్తింపబడుతున్నది.

ప్రస్తుతం పరిస్థితి ఏవిధంగా పరిణమించేది ఊహించడం కష్టమని ఇక్కడి పరిశీలకులు చెబుతున్నారు. ఏ సందర్భంలోనైనా పండిత నెహ్రూ రాజీనామాను శ్రీ టాండన్ నిరాకరించడం మాత్రం తథ్యం. తదివిషయాన్ని అఖిల భారత కాంగ్రెస్ సంఘానికి నివేదించడం కూడా తగదని చాలమంది చెబుతున్నారు. అ. భా. కాం. సంఘం ఇదివరకే తన్నడు పండిత నెహ్రూవిధానాలకు గాని, కార్యక్రమాలకు కాని ప్రతికూల వైఖరి అవలంబించి ఉండలేదు. పైగా ఇప్పుడు ఈ విషయం నివేదిస్తే అ. భా. కాం. సంఘం తీవ్రంగా విమర్శించడానికి పూనుకునే పక్షంలో పరిస్థితి మరింత విషమించక తప్పదు. ఏదైనా ప్రస్తుత పరిస్థితి చాల విషమంగా ఉన్నదనడంలో సందేహం లేదూ లేదు. కాంగ్రెసు అధిష్ఠాన వర్గం నుండి పండిత నెహ్రూ నిష్క్రమించడం కాంగ్రెసు సంస్థకు పెద్ద దెబ్బ. ఆనాడు రాజీయే ఎన్నికలలో కాంగ్రెసు పరిస్థితి చాల క్లిష్టమౌతుంది. పండిత నెహ్రూ అభిమతాలకు విరుద్ధంగా సర్దులు జరిపినట్లయితే కాంగ్రెసు సంస్థ బలహీనం కాగలదనీ, పైగా అట్టి సర్దులవల్ల ప్రయోజనం ఉండదనీ ఇక్కడివారు మాట్లాడుతున్నారు.

పండిత నెహ్రూ రాజీనామాతో ఇప్పటికు ఢిల్లీలోవున్న కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులను, కేంద్ర ఎన్నికల సంఘ సభ్యులను అకస్మాత్తుగ తొలగించడమే యోగ్యమని అనేవారు కూడా కొందరు ఉన్నారు. అందు ఇప్పుడుగూడా జాయకులమధ్య అట్టి సమాలోచనల జరగడంయొక్క అవసరం, ఏదోఒక పరిష్కారమార్గాన్ని కనిపెట్టవలసిన అవసరం గుర్తింపబడుతున్నది.

ప్రస్తుతం పరిస్థితి ఏవిధంగా పరిణమించేది ఊహించడం కష్టమని ఇక్కడి పరిశీలకులు చెబుతున్నారు. ఏ సందర్భంలోనైనా పండిత నెహ్రూ రాజీనామాను శ్రీ టాండన్ నిరాకరించడం మాత్రం తథ్యం. తదివిషయాన్ని అఖిల భారత కాంగ్రెసు

ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1951 సం॥ ఆగస్టు 12-వ తేదీ, ఆదివారము

యావద్భారత పోటీలో బహుమతి పొందిన ఎనిమిదవ కథ

పిరికితనం

రచన: శ్రీ ఆర్. వేణుగోపాలరెడ్డి

మాలో, ఎవరో, ధైర్యాన్ని గురించి ప్రస్తావించారు. ఇక చూసుకోండి వడిగల్ల వర్షం ప్రారంభమైంది. తన పూర్వాశ్రమ భార్యతో వస్తంత డబ్బాబాయింటుకోవటంలో ఒక్కటుగాణ హుడ వృధా పోనియ్యని మేజర్ గారు తిరిగి మా మీద వాడి ప్రారంభించారు. తాయన అనుభవాలు వినీవినీ, మాకు విసిగెత్తి పోయినప్పటికీ జానికి ఆపే దమ్ములు మాలో ఒక్కరికీ లేవు.

కాని యీ రోజున మాత్రం, తెలుపని తెలుపుగా మేజర్ గారి జాన్ ప్రజాపోనికి అంతరాయం వచ్చింది. ఎప్పుడూ మౌనంగా ఉంటే డాక్టరు గారు అడ్డు తగిలారు. మేజర్ గారు కూటాత్తుగా వచ్చిన యీ అంతరాయానికి అప్రతిభుడై, కోపంవచ్చి విరవీంతుకొన్నారు.

డాక్టరుగారు తన మామూలు ధోరణిలో బహుమెచ్చుదిగాఇట్లాఅన్నారు:

రకమన్నా ర్తి గల మేజర్ గారి ప్రసంగానికి అడ్డు వచ్చినందుకు నేను నిజంగా ఎంతో విచారిస్తున్నా. అయితే ఇటువంటి ధైర్యసాహసాలే కాకుండా అన్నిటిని అంతిమలక్ష్యంగా నిజమని నిశ్చయించకలేను. ప్రపంచంలో అసలు సంపూర్ణంగా ధైర్యవంతుడనే వాడు ఒక్కడూ లేడు. ప్రతివాడికీ ఎక్కడో ఒక చోట తాడును తెప్పపడుతూ ఉంటుంది. ధైర్యం, పిరికితనం అన్నవి పరిస్థితులమీద ఆధారపడి నటువంటివి మాత్రమే.

నేను డాక్టరు వృత్తిలో ప్రవేశించిన మొదటిరోజులలో ఒక ఘటన జరిగింది. ఆ విషయాన్ని మీకు చెప్పకపోతే డాన్ అనే ఒక వ్యక్తి నిందనించి. అతడు ఒక రోజున, తాలు గేండ్ల వయస్సు గల తన కొడుకును వెంటబెట్టుకొని నా వద్దకు వచ్చాడు. ఈ డాన్ అంటే ఒట్టూ పొడుగైనవుడి. ప్రజ్ఞాండమైనవాడు. చాలా ఆరోగ్యకరమైనవాడుగా ఉన్నట్లు కనిపించాడు. ఇటువంటి డాక్టరుమైన నాదగ్గరకు ఎందుకు వచ్చాడా అని ఆశ్చర్యపోయి, కుతూహలమైనా ముక్తిగా ఉన్న వేషాలను పుర్రజాపనంక చూశాను. కాని వాడు మాత్రం నా వంక అంతా ఆసక్తిగా చూస్తూ ఉండటం నాకు కాస్త ఇబ్బందిగా ఉంది.

'డాక్టరుగారు' నేను మీ దగ్గర కొచ్చింది మాయిద్దరినిగురించి. నేను పూర్తిగా పిరికివాడిని డాక్టరుబాబూ! నేను పిరికితనం నా నరనరాలలోను జీర్ణించుకొని పోయింది. నేను ఎంత పిరికి వాణ్ణంటే ... అతని మాటలు నన్ను పూర్తిగా ఆశ్చర్య చకితుణ్ణి చేసినాయి. అతడు చెప్పేదాన్ని ఏమీ నేను నమ్మలేక పోయాను.

ఆ మాటలకు అడ్డువస్తూ, 'ఏమిటి! ఏమిటి మీరు చెప్పేది? అని అన్నా. అతడు కుక్కుపోపంతోను, జాలి మాటలతోను యిట్లా అన్నాడు. అవును డాక్టరుగారు నేను పట్టి పిరికి వాణ్ణి. నా ఆకారం అట్లాకనిపించక పోయినప్పటికీ పిరికితనం నాలోపూర్తిగా జీర్ణించుకొని పోయింది. పసితనం నుంచి నేను పట్టి పిరికి వందని. చీకటి అంటే నాకు మహాభయంగా ఉంటుంది. ఉరుములు, మెరుపులు అంటే నాకు వచ్చేటంత భయం. కొంచెం ధీరత్వమైన మనిషి ఎవరు కనిపించినా నా గుండెల్లో రైళ్లు పరుగెత్తేవి. ఇంకెందుకు మామూలు పిల్లలు, పుర్రకు అసలుకూడ నేను ఆడికి పోయే వాడిని. నాతోటి ఇతర పిల్లలు పోట్లాడు కోవటంగాని, కొట్లాడుకోవటం కాని నేను చూడలేక పోయేవాడిని. వెర్రుల కనుపించినా, బాధపడుతున్నవారు కనుపించినా భయంతో రాత్రి నాకు నిద్రపట్టేదికాదు.

పిన్న వయస్సున్నప్పుడే ఈ భయాన్ని తగ్గించుకోటానికి ప్రయత్నం చేస్తూ వచ్చాను. పిరికితనం ఉండటం అంటే ఎంత ఘోరమో నాకు తెలుసు. ఈ పిరికితనం అనేదనుంచి బయటపడటానికి నా సర్వశక్తులూ వినియోగించి కృషి చేశాను. నెమ్మది నెమ్మదిగా నేను కొంతవరకు కోలుకోగలిగాను.

అప్పుడు నేను పెళ్ళిచేసుకున్నా. నా భార్య చాలామంచిది. కొంత పొగుడుకుని కొంత ఉన్నాను కొంత ఉద్దీప్తి అనుభవిస్తూ కనుపిస్తూ ఉంటాయి. అప్పుడప్పుడు ఆమెతో నాకు గుండె ధైర్యంతక్కువని అంటూవుండేవాడిని. ఆమాటకు ఆమె అతిమలకువగా తోడి చేస్తూ, మీరొకుండి మీ కంటే ధైర్యం గల వాళ్లెక్కడున్నారు. అని నన్ను ఉత్సాహపరిచేది. ఆమె నాకు ఎంతో మంచిదనీ, నంతో మహాబలిగిస్తూ, నా భయాన్ని మరచిపోయేటట్లు చేసింది. ఈ విధంగా నేను ఒక శాంతస్వభావి అయ్యాను.

"ఇట్లా వుండగా ఒకవాడు ఒక దుర్వర్తమైన సంఘటన జరిగింది. ఒక రోజు నా పొయింటుకాలం నేను పిల్లవాడిని తీసుకుని పిక్నిక్ వెళ్లాను. ఇంటి కొచ్చేవరికి ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. ఇట్లా ఎప్పుడూ వుండేదికాదు. ఆశ్చర్యంతో నేను లోపలికి వెళ్లి నలు మూలలా చూశా. ఉన్న ముగ్గురు కార్లలోను ఒక్కడు కూడ కనుపించలేదు. నా భార్య మందంమీద నిద్రపోతున్నట్టుగా పడివుంది. నేను పన్ను ఎందుకు చూడాలంటున్నాడా అని ఆశ్చర్యపోయి నేను ఆప్రతిభకు తగుగత్తా.

అక్కడ వున్న కార్లను గాను గాను ఎదురువచ్చి, కాస్ ఉన్నకి తీసుకుని వెళ్ళి బయట నిలుచోబెట్టి యిట్లాఅన్నారు. 'డాక్టరుగారు మీరు రోగిని చూడటానికి ముందు మీతో కొంచెం మాట్లాడవలసివుంది. ఏదో భయంకర సంఘటన చూడటంవల్ల ఇతనిమనస్సు కాగాదెబ్బతిన్నట్టుంది. ఇతడు, ఇతనిపుమారుడు కాగా 'రమ్' గా ఉన్న ఒకవిధిగా అడ్డంగావస్తు తున్నారట. పిల్లవాడు రోడ్డుమధ్య వున్నాడు. తండ్రి అతనికోసం చెంబు వెనకగా ఉన్నాడు. ఇంతలోనే ఒక కారు ప్రచండమైన వేగంతో పిల్లవాడున్న వైపుకే వస్తోంది తండ్రికేగనక ఏకొంచెం ధైర్యం మనోనిబ్బరం ఉన్నా పిల్లవాడినివెనకకు లాగి ప్రమాదం నుంచి తప్పించిఉంటే వాడే కాని అతడునిచ్చేస్తుడై స్తంభించి పోయాడు. మరుక్షణంలో కారుదాటటం పిల్లవాడు పడ్డడిగావలిగిపోవటం జరిగింది. తండ్రి స్పృహతప్పి పడిపోయాడు. తక్షణం అతడిని ఆస్పత్రికి తీసుకొనివచ్చారు. అరగంట క్రితమే అతనికితెలివి స్పృహవచ్చింది. అప్పటినుంచీ తనమీతాను హంతకుడని, పిరికివాణ్ణని తిట్టుకొంటూ ఒకటేగోల చేస్తున్నాడు. అప్పుడప్పుడు మీపేరు మాత్రం పిలుస్తారు. మీరు ఆయన డాక్టరుగారు కాబట్టి అతనివిషయం లో మైనా చెప్పగలరా?' అని అడిగాడు.

ఈ ఘటనంగాను ఎంతో విచారం కలిగించింది. నాకు పూర్వచరిత్ర అయనకు చెప్పి లోపలికి వెళ్ళి అతడిని చూశా. అతడుయింకా గోలచేస్తూనే ఉన్నాడు. నన్నుచూడగానే పెద్ద పెట్టున కేకలువేసి కోపిస్తూ మూర్ఛ పోయాడు.

ఏ విధమైనా అతడు మరణించే స్థితిలో ఉన్నాడు. శారీరకంగాను మానసికంగాను కూడ పూర్తిగా దెబ్బ తిన్నాడు. ఇంకాచేసి అతనుప్రతిక్షణ ప్రయోజనం! ఏమీలేదు. అయినా స్వాస్థ్యంకలిగించటానికి అతడు చాలా కాపాడ్రయపడ్డాడు. పిరికి నాకు ప్రాణంలోకి మహాపీడి.

రెండురోజుల తర్వాత అతనుకొంత కోలుకుని అస్పత్రినుంచి బయటకు వచ్చాడు. ఇప్పుడుఅతనుపైకి ఆరోగ్యవంతుడుగానే కనుపించి వచ్చినప్పటికీ, మానసికంగా బాగా బలహీనుడే ఉన్నాడు. అతనిముఖంమీద భీతి చిహ్నాలు మరీఎక్కువై ఇనుమిక్కిలి గా కనుపించుతున్నాయి. అతనికళ్ళు బలవంతాలోనూ నువ్వుపని వంతర్వరా అతి అరవైనంతర్వరాల మునిపగ్గగా కనుపిస్తున్నాడు. అతనికి కాపలవల్ల అతనిలో మునుపటికంటే బయలుదేరింది. ఎప్పుడూ దీనులాగా విచారంగాఉండే వాడు. ఇప్పుడు నేను నాకోసం, నన్నిహతుని మాదిరిగా కూడ అతనంటే శ్రద్ధచూపిస్తున్నాడు. అతనిపరిస్థితి చూస్తే నాకుఎంతో జాలి వేసి అతనిని నాదగ్గరే ఉండిపొమ్మన్నా. ఇప్పుడల్లా అతనినిజాగ్రత్తగా చూడటమే కొనసాగించి. లేకపోతే ఎప్పుడుఎటువెళ్లి అనర్థం జరుగుతుందో అ భగవంతుడికే తెలియాలి.

అతనికి ధైర్యం కలిగిస్తానని నా సర్వశక్తులూ ప్రయత్నించాను. కాని నాకు కడుపులో అతనికిష్టం లేకపోయినట్టుగా ఉంది. ఎప్పుడూ ధైర్యాను, పిల్లవాడిని, తన పిరికితనాన్ని తలుచుకొంటూ తన్ను తాను తిట్టుకొంటూ ఉండేవాడు.

ఒకరోజున అతనిని చాలామూరం కిరాకు తీసుకొనివెళ్లాను. పరధ్యానంగా అతడు నేను తీసుకొని వెళ్లి నంతదూరం వచ్చాడు. ప్రపంచంలో, నీవాడికి ఒక్కడుకూడా నిజమైన ధైర్యవంతుడు లేడని మాటిమాటికి అనుభవంవల్ల తెలుసుకొన్న ఎన్నో ఉదంతాలు అతనికి చెప్పాను.

నేను తిరుగుముఖం పట్టే సమయానికి చీకటి పడుతోంది. ఒక రైలుబట్ట ప్రక్కగా వచ్చినో అలా చించు కొంటూ పడుతున్నాను. దూరంగా వస్తున్న రైలుబండి, రోడ్డు మా అలారమలను ధగ్గున చేసింది. నేను పడుతున్నతోట రైలుబట్ట కంకరగా తిరిగి ఉండటంచేత రైలు మార్గం కనుపించటం లేదుగాని, అది వస్తున్న ధ్వనిమాత్రం అంతరంతకు దగ్గరవుతోంది. వెంటనే నాకు కట్ట నుంచి దూరంగా పారిపోయాడు. నేనుమాత్రం కట్ట ప్రక్కనే పడుతున్నాను.

రైలు కంపుతిరగగానే దానిముందున్న దీపంవెలుగువల్ల ఆదారి అంతా పట్టపగలుగా కాంతితో నిండిపోయింది. ఆ కాంతిలో మాకు ఇరవై గజాల దూరంలో రైలుబట్టాలకడ్డంగా ఒక స్త్రీ, పసిపిల్లా పడిఉండటంచూసి భయంతో నాకాళ్లు వణకడం ప్రారంభమైంది. ఆమె స్పృహతప్పి పడిపోయి నట్లుగా ఉంది. పసిపిల్ల ఏడుస్తూ ఆమెను అంటిపెట్టుకొనిఉంది. నాకు మామూలు మనిషికున్నంత ధైర్యమూ ఉంది. అదీగాక నాపృత్తి రీత్యా నాకు కాస్తగలదగ్గరకు కాపాడుకుపోవటం కాని నాకు ఘోరాన్ని తలుచుకొని భయంతో నేను స్తంభించి అక్కడే నిలబడి పోయాను. ఏదీ ఏమైనప్పటికీ వారిని రక్షించటం అవశ్యం అని నాకు నేను మాగగా చెప్పుకొంటున్నాను. ఆ భయంకర దృశ్యాన్ని చూడలేక కళ్లు మూసుకున్నాను.

నాకుదగ్గరగా పెద్దఘోరం సంభవిస్తుంటంతో వెంటనే కళ్లు తెరిచి చూశాను. రైలుబట్టాల కడ్డంగా పడివున్న స్త్రీ, పసిపిల్ల వద్దకు నాకు వడుగెత్తు తున్నాడు. నేను చూస్తున్నకొద్దీ కళ్లు నిజమాఅని కళ్లు నులుపుకొని మరిమరిగా చూశా. నాకు దగ్గరికి వెళుతూ వడుగెత్తుతూనే ఉన్నాడు. ఇప్పటికి రైలు వారి సమీపానికి వచ్చి మీద పడబోతోంది. ఒక్కక్షణంలో అతడు అస్త్రీని, పసిపిల్లను పట్టాలమీదనుంచి లాగివేశాడు. నాకళ్లు మూసుకొని పోయినాయి.

పిక్కటిల్లే ఆకట్టి పిల్లను రక్షించ గలిగాడు గాని అతని రెండుకాళ్లు రైలుచక్రాల కిందపడి తెగిపోయి నాయి. మరణావస్థలో అక్కడ పడి ఉన్నాడు. తక్షణమో, మరుక్షణమో అన్నట్టుగా ఉంది. అతని పరిస్థితి. వెంటనే రైలును ఆపివేశారు. ప్రయాణీకులంతా మా చుట్టూ చేరారు.

అతడు కళ్లుతెరిచి నాకేసిచూసి, 'డాక్టరుగారు మీరేనా నేనేశాను, నేనేశాను' అని గొణిగాడు. అక్షరాలట్లు నేను మూగంగా తలఊపా.

కాళ్లు రైలుబట్టాల మీదెందుకు న్నాయు డాక్టరుగారు అని అతడు అతి ప్రయత్నంతో మెలుబ్బుకొంటూ అడిగాడు.

తిండిలేక ఆమె చాలరోజులనుంచి తక్కువలున్నట్టు కనుపిస్తున్నది. బహుశా స్పృహతప్పో, లేక ఆత్మహత్య చేసుకుందామనో అక్కడి పడిఉంటుంది అని చెప్పాను.

నా ఆస్తి ఆమెకిచ్చివేయండి అని జాస్ అన్నాడు. ఈ మాటలతో అతడు పూర్తిగా అలసిపోయాడు. చివరికి 'నేను వచ్చిపోతున్నాను కాబా డాక్టరుగారు' అని అన్నాడు. నేను ఏమీ చెప్పలేక తలమాత్రం ఊపాను.

నాలుగు దీక్షగాచూసి చిరునవ్వు నవ్వాడు. అతని ముఖంమీద భయచిహ్నాలన్నీ అంతరించినాయి. 'డాక్టరుగారూ! నేను ఇప్పుడు సంతోషంగా మరణిస్తానూ! భగవంతుని దగ్గరకు విశుద్ధ హృదయంతో వెడతాను. నమస్కారం డాక్టరుగారు'

అవే అతని చివరిమాటలు. అతడు మరణించాడు. అతని చివరిమాటల అర్థం నాకొక్కడికే తెలుసు.

ఆ సంపులోనుండి 'ఎంతటి ధైర్యశంతుడు' అన్న ఒక స్త్రీ మాటలు వినిపించాయి.

డాక్టరుగారు చెప్పటం అయిపోయింది. మాచుట్టు ప్రక్కల నిశ్శబ్దతాండవిస్తోంది. మా గొంతులు మూగబోయినాయి. మేజర్ గారు తలవంచుకొని కన్నీళ్లు అపుకోటానికి కొట్టుమిట్టాడు తున్నారు.

[మాతృకిరదన: ఆంగ్లం]

47

అలసి సొలసి తోడమీద పడుకున్న నన్ను దయాగాను, చెక్కిలి నిమురుతూ ముద్దు పెట్టుకుంది. భూర్వాసూ: 'నా దయాగా గొప్పవాడు' అంటూ.

'గొప్పవాడు'—తన్ను ఉద్ధరించటానికి స్వర్గధామంనుంచి దిగివచ్చిన దేవకన్యలా యీ స్త్రీని చూచి విభ్రాంతుడై తాను ఆరాధించుతున్నాడో ఆ స్త్రీ నోటివెంట తన్నుగురించి అలాంటి మాటలు గులాబి రెక్కలులాగాలి పడటంతో అతని హర్షానందాలు ఉప్పొంగి పోయి సైతం తన తండ్రి తనకువున్న ఆవేదనంతా ఒక్కసారి తీరిపోయినట్టనిపించింది. పుండైన, కాడెపడి తీపు పెడుతున్న తన హృదయబాధ యాపత్తూ ఒక్కసారి చిత్తోతుడిచి పారవేసినట్టు హాయిగనిపించింది. ఆ హృదయంలోకి దేదో కొత్తశక్తులు ప్రవహించి, మాత్రి స్థైర్యం ప్రభవించు తున్నట్టనిపించింది.

తన స్థితిగతులు, శక్తి సామర్థ్యాలూ యెలాంటివైనా, గొప్పవాణ్ణనే అభిప్రాయం మానవజాతిలోవున్న ప్రతి ఒక్కడిలోనూ వుంటుంది. తనలో వున్న గొప్పతనాన్ని పంపుయాపత్తూ నుర్తించాలనే తాపత్రయం నరజాతిలో దాహంలా పనిచేస్తూ వుంటుంది. అలా గుర్తించ బడుతున్నట్టు తోచినప్పుడు మానవుడు యెలాంటి తాలా పధానికైనాలేచి యెలాంటి ఘన కార్యాలు సంఘటించటానికైనా పూనుకుంటాడు. ప్రాణానికి తెగించి సమర్థించుతాడు. అలాకాకుండా తన సమర్థతను యెవరూ గుర్తించటంలేదని తోచినప్పుడు, జీవితంలో నిరాశపుట్టుకొచ్చి మమ్మడికి కొరగానుండా పోతాడు. మానవుడు పైకి రాదలానికి, తాను సమర్థుడనే యీ అహంకారాలు అవసరం. అయితే యిది మితిమీరిన స్థాయికి చెడిపోరిగిందంటే తిరిగి సర్వనాశనానికి దోహదకారుతుంది.

ఈ విషయంలో స్త్రీ పురుషులలో కొంత లేదా వుంది. సంఘంలో స్త్రీకి ఉన్న స్థానాన్ని బట్టి, తాను గొప్పవాణ్ణనే అభిప్రాయం స్త్రీకి కానంత తటస్థపడే కలుగుతుంది. జీవనవృత్తి కి, జీవితానికి కారణభూతులలాగా వున్నా నన్నే అహం స్త్రీకి పరాజంగా కలుగుతుంది. అందుచేతనే, సంతోషాలబ్ధిలేని స్త్రీలో అంత ఆ పేనక వుంటూ వుంటుంది.

పురుషుడి విషయం అలా కాదు. బయటి ప్రపంచం తన్ను గుర్తించి లేనేగాని అతనిలో ఇలాంటి 'అహం' పెరగటానికి ఆస్కారం లేదు. కనీసం అత్యంత సన్నిహితులలాగా ఉన్న తన స్త్రీ అయినా గుర్తించాలనే పరి వేదన అతనిలో తీవ్రంగా వుంటుంది.

తెలివిగల స్త్రీ తన కుటుంబాన్ని యెప్పుడూ, చెలిగానివాడి క్రింద జమకట్టి చూట్లాడదు. అతనిలో గొప్పతనం వున్నా లేకపోయినా గొప్పవాడం టుంది. వాడికి అడుగులకు మడుగులొత్తి పడివుంటున్నట్టు నటించుతూ వాడిలో ఈ అహాన్ని పృష్ఠించి బయటికి పంపుతుంది. ఆ బలంతో ఆ మగవాడు బయట యెలాంటి దుర్ఘటనైనా యినా సమర్థించి జయాన్ని పొంది, యింటికి తిరిగివచ్చి మళ్ళీ భార్య పెచ్చుకోళ్లు అందుకోవటానికి ప్రయత్నించుతాడు.

ఈ విషయాన్ని గమనించి లేని స్త్రీ, మగవాడిమీద యెదో పెత్తనం చెలాయించ గలుగుతున్నానే వెర్రి ఉబలాటపు అజ్ఞానంలో వాణ్ణి ఏ విధమైన కానివిధమైన పనులకైనా ప్రేరేపిస్తూ వెన్నుపోటు పొడుచుకుంటూ—చివరకు యింటా బయటా తూలనాడబడటమే చేసికొస్తూ వెడుతుంది.

భూర్ బాసూ బాలా తెలివిగల ఆడది. తన సౌందర్యాన్ని చూసి విభ్రాంతుడౌతూ, మనూగా తన్ను అలా ఒక దేవతలా ఆరాధించుతూ చుట్టుపక్కలా తిరగటం చూసి భూర్ బాసూకు గిలా పెత్తుకొచ్చింది. అతను తనదగ్గిర కేవలం, ఒల్లో పడుకునే పసిబిడ్డలా సంచరించుతున్నాడు అన్న ఆలా గుడ్డబొమ్మకిందట తియాడుతుంటే తూర్పు పెట్టడం ఆ స్త్రీకి యిష్టంలేదు. అతను మహా పిరికివాడు కావాలి. తాను అమహాపిరుణ్ణా లేని కగా ఆలింగనంలోకి పొదువుకోగలిగ మహాయిల్లాలు కావాలి-అతనిలో లేక పౌరుషాన్ని రెచ్చగొట్టటానికి, "గొప్పవాడివి"—అన్నది.

నిన్న మొన్నటివరకూ మనూగా భూటకపు బ్రహ్మచారిగా బ్రతికాడు. స్త్రీ అంటే దూరంగా అతనికి తెలీదు. స్త్రీజాతికి మారంగా నిల్చుని జాన్ పర్శ్ జీవితైశ్వర్యంలేని కాళ్లుగానూ కప్పలగానూ పరిగణించుతూ చిన్న చూపు చూస్తూవుండేవాడు. స్త్రీలను గురించి అతనివున్న విజ్ఞానమల్లా చిత్రణయాగాధలనుంచి, పత్రికల నుంచి వచ్చివున్న పుస్తక పరిజ్ఞానం మినహా, స్త్రీతత్వ సేవిలో అతనికి స్వయంగా అనుభవ సేవిలో లేదు. అందుచేత భూర్ బాసూ భాటూనూ, జనాజాలాలోని యితరస్త్రీలూ, ప్రత్యేకించి అతనికౌంటలో తిరిగి తన కోసం అలా పడి వేదనపడటం గమనించి చాలా కంటగింపు వున్నాడు. "అగ్రంథాల్లో చదివిన పతివ్రతలేవిధం దుందుకు సంచరించుచు?" అని అతనికి పట్టు పున్న కొంత క్రమ్మ. చిత్రాలలో కొంతమంది మహిళ స్వభావ వ్యక్తిత్వమైన కృత్రిమ జాగరూకత యింకా గోలీలో జ్ఞానింపచేసే విషయాన్ని అతను అవగతంచేసుకోలేక పోయాడు. గోలీలోవున్న ప్రాణి కోటి తమపరాజయభావాలను ఇంకా కాంక్షించుకోలేదు. గోలీ స్త్రీ పురుష సాంధ్యలేకుండా బ్రతకలేదు. తాను చదువుకున్న కృత్రిమ జాన్యయం కారణంగా ఆ సత్యాన్ని అతను గమనించలేక పోయాడు.

తమ్ము దుబుకోకపోతే మారకిరి చేసుకు తచ్చిపోతామని జనాజాయాపక్షాన ఒక్కసారి కొండిచరవటంతో అతనికి యెటూ తోచకపోవటం వా పోయి తింకా పెద్దల సందర్శి పిలిపించి 'పురల్ టాయ్' యేర్పాటు చేసి ఆ విషయాన్ని వారికి నివేదించాడు.

గోలీ సాంప్రదాయం ప్రకారం ఆ స్త్రీల సందర్శి భాభాలా యేలుకు తీరాలని ఆ పెద్దలు నిర్ణయించారు; అలా చేయకపోతే తమజాతీయతనే అగౌరవపరచినట్టు పైమాటా ప్రజలు అభిప్రాయపడే పాపకారం పుందన్నారు.

ఆ సమాచారాన్ని తమగా తాను భూర్ బాసూ శిలకానికి పన్తూన్నట్టు కబురుచేశాడు.

ఆ రాత్రి అనుభవంతో, అతనికి స్త్రీ జాతిపట్ల ఉంటే వ్యతిరేకాభిప్రాయాలన్నీ తుక్కు తుక్కుగా ఉడిపోయినై. స్త్రీ పురుష సంయోగంలో అంతా సుఖామభూతి ఉంటుందనే సంగతి అతను అతిపూర్వం కలలోనైనా ఊహించలేక పోయాడు.

తాను యింతవరకూ అనుభవించిన జీవితమంతా కేవలం, జీవరహితమైన భావాయా మాత్రమైనదని తెలుసుకున్నాడు. అతనిలో అనంతమైన ఆశలు ఒక్కుమ్మడి నిర్మాణించి తెలకగిన్నె. భూర్ బాసూలో అలాంటి అభిప్రాయాన్ని పెమూజీ ఎన్నడూ గౌరవించలేదు. ఇప్పుడు క్రొత్తగా అలాంటి గౌరవం పుట్టుకొచ్చిం పడకోవటానికి మాటా పీలు కనుపించ లేదు. మాట మాత్రమైనా అలాంటి ప్రవక్త యేమీ లేకుండానే పెమూజీ మాత్రమాత్రగా తనకు యీ అధికారాన్ని కూడ్చగతం చేశాడు. కేవలం క్రొత్తదనం వల్ల అతనికి తోచలేదు.

కాని యీ అవకాశాన్ని తీసుకుని పైమాటా తండ్రాలలో విస్తృతమైన మార్పులు తీసుకు రాకటానికి అతను ప్రయత్నించు తున్నాడు. కాని యీ మార్పులు సన్నిటినీ ప్రజలు అభిప్రాయ అజ్ఞలుగా శిరసా వహిస్తున్నట్టు మాత్రమే కనుపించుతున్నవి గాని, తమప్రతిభావిశేషాలను గుర్తించి అభినందించుతున్నట్టు అతనికి తోచలేదు. పైకా, చాటుకా, మాటుకా ఈ మార్పులను కంటగించు కుంటున్న వారు మా జాతిలోనే చాలామంది వున్నట్టు అతనికి తెలుసు. అందుచేత యింకా అతను అ మాతాళాలలోనే మగ్నుడుగున్నాడు.

భూర్ బాసూ తోటివెంట ఆమాటలు రాగానే అతను చిరాల్ల తోడమీద నుంచి లేచి కూర్చున్నాడు. ఆ స్త్రీ కళ్లల్లోకి మిలమిలా చూచాడు. ఉత్సాహసంప్రమాణ తోటివలాతనూ ఆశక్తు పంతోపంతో తన్ను అభినందించుతూ పన్నెలలు ప్రమ్మరించుతున్నయ్. ఆ ఆనంద పారవశ్యాలలో అతనికి తోటివెంట మాట పెగలేదు.

'బాసూ'—అంటూ రెండు చేతులూ ఆలంబనమని ఆలింగనంలోకి పొదువుకుని గులాబిరెక్కల వర్షంలో తన తన్నాడుతున్న ఆ స్త్రీ బుగ్గల మీద తన పిక్కటిల్లే పెదవులు నొక్కుతూ ముద్దులు ప్రమ్మరించుతున్నాడు. భూర్ బాసూ పసిపిల్లా మనుగుతుని అతని భుజాల మధ్య దూరి మిడిపోయి బుల్ బుల్ పిట్టలా, కిలకిలలాడుతూ అమాయకంగా నవ్వసాగింది.

ఆ సౌందర్యరాశిని అలా పొందగలగటంలో కాగిలిలో కట్టించుకొన్న తాను తొలిగా గొప్పవాణ్ణనుకున్నాడు. భూమిమీద విస్తరించి పెరిగిపోతున్న మహాశక్తిగా తనకుతాను ఆవిర్భవించుకున్నాడు.

'బాసూ!—ఎందుకులాఅన్నావ్?'

'ఏమో ఎందుకో—నాకు అలా తోచింది'—

'బాసూ!'—

'బాసూ!—ఎందుకోనాకు అలా తోచింది. నిజమురిచిపోవు లేకుండా వున్నాను.'

(4-వ పేజీ చూడండి)

కాసబిన్

ప్రసిద్ధమైన దగ్గు మందు

ఇదిజలుబు, దగ్గు, ప్రారంభదశలోను ముదిరినను, కొక్కుకడికము, న్యూమోనియా, కక్కుపాయిదగ్గు, తుప్పుపను తదితర శ్వాస సంబంధమైన జబ్బుల కన్నిటికి అమోఘ చికిత్స.

బెంగాల్ కెమికల్ కలకత్తా-బొంబాయి-కాన్పూర్.

ఏజంట్లు: ఎస్. దేశాయ్ గాండర్ అండ్ కో., 41, బందరువీధి, మద్రాసు.

రోజంతాదుండే పరిశుభ్రతకు, పరిమళానికి

కేరళ సాండల్‌వుడ్ సబ్బు (గంధపుచెక్కల నూనెతో తయారైనది)

SANDALWOOD

మద్రాసు ప్రభుత్వము తయారు చేసినది

కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్, కోళికోడ్

లయరుతో బ్రిలియంటైన్

ఎ.బ్రిలకు చాల మ.భద.

ఏజంట్లు: నాగేంద్ర ట్రేడింగ్ కంపెనీ, పో. బా. నం 35. విజయవాడ

యూనివర్సల్ పెర్ఫ్యూమరీ వర్క్స్, లిమిటెడ్. పి.ఓ. బాక్సు నం.3102 బాంబే 3.

వైబ్రా

గర్భాశయ రోగ నివారిణి

Vibra

సుప్రసిద్ధ బంధర్ కొదమ. సర్వవిధ అపాయ్ధ చికిత్సలు పూర్తిగా పోగొట్ట సత్వంతమగు కలుగజేయుటలో మా వైబ్రా మిక్చరు మనదగినదిగా అన్ని పొసులలో కొనుగుము. వెం 2.8.0 పోస్టేజ 1.0.0 అదనము.

కృష్ణానదిబరేటరీ, బెజవాడ.

విషగ్వర పండిత గండికోట దూర్వాసశాస్త్రి ఎ. ఎమ్. ఎ. పి. గారి.

సుకుమార రసాయనం

C. D. L. 520.

మలబద్ధము మరియు మూత్రపిండములలో పొడరలేదనవిలక్షణాది బ్రతకలేక కొనియాడబడినది. బాలవృద్ధులు వాడదగ్గదు. ట్యాంపిలుబ్యాకెట్టు 1-కి 0-2-6; డజను 1-8-0; 8 తు. డబ్బా 1-కి 1-4-0. సమస్త శాస్త్రీయ కొదధములుకూడ లభించును.

మార్తాండ ఆయుర్వేదఫార్మసీ, రాజమండ్రి.

ONCE AGAIN AT LESS THAN Half Price.
FOR 15 DAYS ONLY.
WRIST WATCHES MADE IN FAMOUS SWISS FACTORIES. EACH-GTD. 5 YRS.



GERMAN POCKET WATCH... 24/- 11/-
" SUPERIOR QUALITY.... 28/- 13/-
ENGLISH ALARM TIME PIECE 36/- 18/-

NO.535. SIZE 8
8 JEWELS ROLLED GOLD 36/- 34/-
15 JEWELS " GOLD 96/- 45/-
15 " R.GOLD 20 MICRONS 70/- 48/-

NO-536, SIZE 8
13 SIZE CHROME CASE 36/- 18/-
5 JEWELS CHROME " 54/- 28/-
15 JEWELS ROLLED GOLD 98/- 48/-
15 J. " " 20 MICRONS 110/- 52/-

NO.537, MIRAJ SHAPE SIZE 8
5 JEWELS CHROME CASE 45/- 22/-
5 " ROLLED GOLD " 54/- 25/-
POSTAGE FREE ON ORDER FOR 2
H. DAVID & CO
POST BOX NO. 11424 CALCUTTA.

అమృత ప్రాస

సర్వమేహములు, మేహపొడలు, జీవ-వీర్య, కర్మవ్యాధులు, మలబద్ధము, కిళ్ల నొప్పులు, నడుము నొప్పులు, కాళ్ల చేతుల మంటలు, తిమ్మిరెక్కలు మొదలగువని హరించి,శ క్రమము శుద్ధివరచి, వృద్ధినొందింపును. 20 తు డబ్బా రు.3/3/-.

వైద్య మార్తాండ సుబ్రహ్మణ్యం
ఇండియన్ మెడిసిన్ హౌస్
బకింగ్ హాం పేట - విజయవాడ. 2.
(ఆంధ్రా కీర్తి కర్త)



(బహిష్కృ) పి హెచ్చువంక అగి పోయినను. విరసాయ మైన జుత్తు త్రవర్తి (గవర్న మెంటు రిజిస్టరు) చేసినదనే ఒక్కరోజాలో. తిరిగి యథాప్రకారము మొదలాపెట్టును రు 7-0-0 తంజావూరి రోమనుక కర్పూర శాస్త్రి రసము రూ 4/- పిల్లలకాలము రూ 7-8-0. పి పి. అదనాలు 14.

(ఒరుబీజము) పి పు కాయ వాత. జూత కాలు, ఒరుబీజము, కాకరోగము, పి హెచ్ అయిలో వెంటనే నివారింపబడును మొదటి వారము. నొప్పి. కాపు క్రమేణ. పోవును రు 4 లోపికి మందు రూ 3

KAVIRAJ R N CHAKRAVARTY (A P)
BHAWANIPORE — CALCUTTA 2.
స్థానికులు:- మెస్సర్సు మిల్లర్ అండ్ మిల్లర్, 157, బ్రాడ్వే, మద్రాసు.



బ్రాంచీలు: బెంగుళూరు, ఉదగమండలం, తిరుచినాపల్లి, హైదరాబాదు (దక్కన్)
పూర్తి వివరాలు దగ్గరవున్నవారిని అడిగి తెలుసుకోవచ్చును.
కే. ఎస్. ఎం. కాపీ.
సంపత్ పేట. కంగోలు.
గుంటూరుజిల్లా విజ్ఞప్తులకు

కావలెను

రెడీ స్టాకులనుండి కాస్టిక్ సోడా, సాలిడ్ గాను, ఫ్లేకులుగాను భారీ లాట్లలో కొనుటకు సిద్ధముగా వున్నాము. వివరములకు, బాక్సు నం. 8/1461 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

ప్రకటన

సోడా బాటిల్ సామానులకు అనగా గాజు, సిలిండర్లు, ఎసెన్సులు, కార్కులు, గ్రాకార్కులు, పీపాలు, రసాయనములు, లేబిల్సు వగైరాలకు మాతో లావాదేవీలు జరపండి. ధరలు మిక్కిలి ఆకర్షణీయమైనవి. ధరల జాబితాకు వ్రాయండి.

Messrs. Mukherjee & Sons,
3, Ezra Street, Calcutta 1.
Tel. add: Tardasu, (Calcutta)

పుస్తకములు

గ్రామ కరణము, మునసబు అందు పరీక్ష పుస్తకములు కావలసినవారు ఈదిగువ చిరునామాకు వ్రాయవలెను. కాపీరైటుగుంటూరుకు వ్రాయకూడదు: ఇట్లు,కాపీరైటు శ్రీ నాగభూషణరావు S/o Late Lakshminarasimham కాపీరైటు ప్రింటు, గుంటూరు జిల్లా.

చిట్ టెండరు నోటీసు
హైవేస్ డిపార్టుమెంటు

అనంతపురం హైవేస్ డివిజన్

యింజనీయరుగారు కీలు పేపిన టెండర్లు 31-8-51-వ తేదీ సాయంత్రము 4 గంటలవరకు తన ఆఫీసునందు కళ్యాణదుర్గం జిల్లా బోర్డు హైస్కూలు భవనపు మిగత పనిని ముగింపు చేయుటకుగాను టెండర్లు పుచ్చుకొందురు.

2. టెండరు షెడ్యూలు ప్లానులు వగైరాలు డివిజనల్ యింజనీయరు ఆఫీసు మేనేజరుగారివద్దనుండి ఆఫీసు పనిచేయు దినములందు రు 5-1-8 లు చెల్లించి పొందవచ్చును.

3. రు 3,150/- లకు ఖజానా రశీదును టెండరుతో జతపరచవలయును.

4. టెండర్లతో యిరుకంటూట్టు సర్టిఫికేటు జతపరచి పంపవలయును. అట్లు పంపనియెడల టెండర్లు విరాకరించబడును.

(సం) యం. రామచంద్రరావు,
డివిజనల్ ఇంజనీయరు, హైవేస్,
4-8-51. అనంతపురం.

కావలెను

అనకాపల్లి మ్యునిసిపాలిటీ అనకాపల్లి

ఈ దిగువ వుద్యోగములకు అర్హతగల అభ్యర్థులనుండి కే 20-8-51 ది వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు దారులు తమ వయస్సు, కులము విద్యార్హతలు తెలియపరచవలెను.

(1) పైస్సు వి. యిడి. పోస్టులు-2 రూ. 75-5-145.
(2) ఒక లెక్కలు వి. యిడి. రూ. 75-5-145.
(3) కొయ్యపనిలో క్రాఫు ఇన్స్ట్రక్టరు- రూ. 50-2-90.
(4) ఇద్దరు ఫీజకలు టైపిస్టింగ ఇన్స్ట్రక్టర్లు రూ. 50-2-70-2½-95.

వి. యిడి. అర్హతలు లేని, పైస్సు, లెక్కలు, గ్రాడ్యుయేట్లుకూడ దరఖాస్తులు పంపుకొనవచ్చును. వారి జీతము రూ. 65/-.

నోటు: రూలు ప్రకారం కలుపు భత్యము యివ్వబడును.

(సం) యస్. సీతాయరామ్య,
కమీషనరు.

'బాదల్' హిందీ-చిత్రంలో మధుబాల, పూర్ణిమ.

చంఘిజ్ ఖాన్

(శేష పేజీ తరువాయి)

'అకస్మాత్తుగా—ఇప్పుడీ అభిప్రాయ మెందుకు కలిగింది?'

'ఈఅభిప్రాయం యిప్పుడుకొత్తగా కలిగిందిగాదు-బహుశా చాలా రోజుల నుంచీ నామనస్సులోవుండివుంటుంది. ఈ శంతోషకరమయినలో మైమరచి వుండటంచేత అలా బయటికి హఠాత్తుగా వచ్చేసుంటుంది.'

'అసలు ఈమాట నీకు ఎందుకు తోచిందో నాకు అర్థంకావటంలేదు.'

'నాకుఒక్క దానికేకాదుప్రభూ!-అంతా అనుకుంటున్నారు.'

'అంతా?—అంతా ఎవరూ?'

'ప్రజలంతా'

'అంటే?—'

'బాగ్దాదీయులుంటున్నారు—క్రిస్టియన్లు విచిత్రులంటున్నారు-మహమ్మదీయ మౌల్వీలు ఒంటు న్నారు—ఒక రేవిజ్ఞ తెండాలలోవున్న ఆబాల గోపాలం అదేమాట అంటున్నారు.'

'వాళ్లు అలా అనుకోవటానికి నేను చేసిన ఘనకార్యమేమిటి?—'

'మీకింకా తెలియడంలేదు గాని—మీరు మహాపురుషులు. గోబీప్రజలను ఉద్ధరించటానికి గోబీలో అవతరించిన సూటూజోగ్దా'-

ఆ మాట వినేసరికి చమూగా కంటగింపు పుట్టాడు. ఛీఛీ! ఆ మాట అనబోకు, నాకు అసహ్యం. నేను జోగ్దానూ గీగ్దానూ కాను. నేను విజ్ఞానకరుడైన మానవుణ్ణి. ప్రజల్ని ఉద్ధరించుతే విజ్ఞానంతో ఉద్ధరించుతాను. నేను దేవుణ్ణికాను- అమాయక మాట లన్నీ మానాడు పెమూజిన్ చెప్పుకుంటూ వుంటాడు. నాకు అసహ్యం.!

పెమూజిన్ మీద అతనికి అంతర్యంలో రేఖగా అణగివున్న యీర్ష్య అగ్నిశిఖ అర్థమైంది. ఆ అగ్ని రేఖను ప్రజ్వలింప చెయ్యటానికి ప్రయత్నించింది.

'పెమూజిన్ మీకూ సంబంధమేమిటి?- అతగాడు అజ్ఞానంలో కొట్టుకు లాడుతున్నట్టే అడవిమృగం. అయినకానీ! జనాన్ని హత్యలు చేయటం తప్ప అతను బాగుచేసి యేడి చింది యెంతమందిని- ఛీ ఛీ! అసలు అతను దగ్గిరగా వస్తే యేదు కంపు కూడా కొడుతుంది—మీ అన్నను అంటున్నానని మీకు కోపమొస్తుందేమో గాని నట్టి గోబీజడలబర్రె రకంగాని అతనికి తెలివితేట లెక్కడివి? అతనికి తెలివి లేదు లెక్కడివి? ఆ స్త్రీ తన్ను మెచ్చుకుంటున్నా తన అన్నగారిని అలుగుతూ నాడటం చమూగాకు కంటకమనిపించింది. సహించుకోలేక పోయాడు.

'బాబూ! నువ్వు చాలా పొరపాటు పడుతున్నావ్. ఖాఖాన్ పెమూజిన్ మహావీరుడు- గోబీ జాతులను సమీకరించి ఉద్ధరించిన మహామహుడు!

'ఈ కోతిలక్షణ లేదురూ—అయన సమీకరించిం దేమిటండీ— ప్రజలు దరుపుకు అంతా ఒకటిగాకలిసి ప్రతకా లనుకుంటున్నారుగాని ఇందులో యీయన పెళుకెట్టేం దేమిటి?—

అన్నంపెట్టాడా, గుడ్డయిచ్చాడా?—ఒక సంవత్సరంపాటు మీకు అవకాశ మిస్తే, అప్పుడే యీ పెమూజిన్ మీదంతా మీరు ఎలా పంగారుతల్లిని చేసిపారేశారో చూడండి!'

'నీవన్నమాట నిజమేగాని— ఖాఖాన్ పెమూజిన్ రక్షణలోవున్నాడు నే మాట లేకపోతే యిదంతా మన మేమీ చెయ్యలేమేమో?'

'నివిటండి మీ పెరిగానీ—మీరు నిలబడాలిగాని— ఇలాంటి మహాపురుషుడు కష్టపడుట కనుపించుకుంటే గోబీప్రజలు మెదలకుండా ఊరుకుంటారా?— కేపిటాలిస్టు అయన్న తక్షుదిగమని మిమ్మల్నే కూర్చోబెడతా రేమో యెవరుచూశారు'—

ఆ మాటవిని చమూగాకు కొత్త కనుర్పొడిచింది. ఏదో విషవాయువు కుట్టినా అలుముకుంటుంపట్టు కంగా రయ్యాడు— చిబాల్న లేచి నిలువని కళోరంగా అరిచాడు.

'బాగూ ఖాటూకా— ఇప్పుడు నువ్వు మాట్లాడిం దేమిటి?—'

'అయ్యో!- ఎందుకింతలో అంత కోపంవచ్చింది?— ఇప్పుడు నే నే మన్నానని?—'

'ఏమనట మేమిటి— నిప్పుమాట్లాడిం దేమిటి?'

'ఏమందీ— నాథర్థ కొన్నపాడనుకున్నాను— ఇందులో తప్పేమిటి— కూటు తనభర్తనుగురించి యే స్త్రీ అనుకోదూ?'

'బాదల్' (హిందీ)
'పగాయీ' ,,
'దీదర్' ,,
'హాల్ చల్' ,,
'శిమ్మవాలీ' ,,
'దీవాలీ' ,,
'పంపారం' తెలుగు-'పాతాళభైరవి' (తమిళం)
'దేవకి' ,,
'అపూర్వసహోదర్ గళ్' ,,
'శివకవి' ,,
'తిరువిళయాడల్' ,,
'మనోన్మణి' ,,
'వికటకవి' ,,

Minerva: The Flame And The Arrow
Midland: Two Weeks With Love
New Globe: Treasure Island
New Elphinstone: Fury of The Congo
Roxy: The Sinner of Magdala
Kinima Central: Holt of the Secret Service

అనార్కలీ

కిలింకార్ వారి 'అనార్కలీ' హిందీ చిత్రము షూటింగు గత ఏప్రిల్ 15 వ ప్రారంభమైంది. దీనికి బాబూ అంకతా వెయ్యబడింది. అనార్కలీ పాత్రను మీనాకుమారి, సలీం పాత్రను కమలీకపూర్, జోధబాయిపాత్రను వీణా నిర్వహిస్తున్నారు. ఇందులో మొగలుల వైభవం అంతా రూపించబడుతున్నది. దీనికి కమల్ అమ్రోహి దర్శకులుగా వున్నారు.

ఘుంగ్రూ

'దీదర్' చిత్రనిర్మాత కాశీంద్ర కైస్ ప్రస్తుతం నిర్మించుతున్న 'ఘుంగ్రూ' హిందీచిత్ర నిర్మాణం పూర్తికావచ్చినది. హీరో బోస్ దర్శకుడు, సి. రామచంద్ర సంగీత దర్శకుడు. ఇందులో ఓమ్ ప్రకాశ్, సుమిత్రాదేవి, పల్ దీక్కార్, ముఖ్య పాత్రలు నిర్వహిస్తున్నారు. ఈచిత్రం 'దీదర్' కంటే కూడ బాగుండగలదని తెలుస్తున్నది.

ప్రభుత్వ వార్తా చిత్రాలు

భారత ప్రభుత్వ ఫిల్మ్ శాఖవారు ఇటీవల తయారుచేసిన కొన్ని వార్తా చిత్రాలను, డాక్యుమెంటరీలను 9వ తేదీసాయంకాలం మద్రాసు పత్రికల వారికి చూపించారు. వార్తాచిత్రాలూ డాక్యుమెంటరీలూ తీయటం ఒక పెద్ద విద్య. ఈవిద్యలో పారంగతులైన వారు చాలా మంది నిర్వహిస్తేనేగాని ఇవి తయారు కావు. మన దేశంలో వీటిని తయారుచేయటం యుద్ధ కాలంలోనే ఆరంభమైంది. అయినా మనదేశంలో కొన్నిమంచిడాక్యుమెంటరీలు తయారయాయి. జాటిలో ఒకటి అంతర్జాతీయ ప్రదర్శనంలో కూడా ఎన్నిక గన్నది. 9 వ ప్రదర్శించిన డాక్యుమెంటరీలలో కూడా 'హీ మూచలప్రదేశం' 'ఆలిండియా రేడియో' అన్న డాక్యుమెంటరీలు చాలా బాగున్నాయి.

బాదల్

వర్మాఫిలింసువారి 'బాదల్' అనే హిందీ జానపదచిత్రం మొన్న శుక్రవారంనుండి మద్రాసు రాజకుమారి, అశోక థియేటర్లలో ప్రదర్శింప బడుతున్నది. ఆంగ్లంలోని రాబిన్ హుడ్ కథల నాధారంగా తీసుకొని యీ చిత్రం నిర్మించబడింది. ఇందులో వీరశృంగార రసాలు ప్రాధాన్యత వహించాయి. అందుచేత చిత్రం మొదటినుండీ చివరిదాకా ఆకర్షణీయంగా ఉంది. దీనికి చక్కని ఫోటోగ్రఫీ కూడ తోడ్పడింది. 'బర్సాత్' చిత్రానికి సంగీతం సమకూర్చి ప్రసిద్ధికెక్కిన శంకర్, జైకిషన్ లు దీనికి కూడ సంగీతం సమకూర్చారు. ఇందులో ముఖ్యపాత్రలను మధుబాల, ప్రేమ్‌నాథ్, పూర్ణిమ, హీరాలాల్ నిర్వహించారు. దర్శకుడు అమియ చక్రవర్తి, 'బాదల్' జనరంజకమైన చిత్రం.

సినిమా

ఎంగేజ్‌మెంట్లు

ఆగస్టు 12 వ తేదీ మొదలు 18 వ తేదీ వరకు

శ్రీ రావినూతల ఆంజనేయులు

గ్రహస్థితి

రవి 16 వరకు కుజునితో (కటకం) తర్వాత బుధ శుక్ర - కేతువులతో (సింహం), నడపు (మీనం) శని (కన్య) రాహువు (వృశ్చికం) చంద్రుడు వృశ్చిక, ధనుర్మకర కుంభాల్లో.

గ్రహరాశ్యంతర యోగములు

12 బుధ చంద్ర శుక్ర చంద్ర (కేంద్రం) గురుచంద్ర (కోణం) 18 శుక్ర (వక్రారంభం) శని చంద్ర (కేంద్రం) 14 బుధచంద్ర శుక్రచంద్ర (కోణం) గురు చంద్ర (కేంద్రం) 15 కుజ చంద్ర (యుతి) 17 బుధ (వక్రారంభం) 18 బుధ చంద్ర శుక్ర చంద్ర (సమసప్తకం).

మార్పిట్టు మార్పులు

పెండ్లిబంగారాల్లో కొంత అభివృద్ధి అగపడుతుంది. తాతాయి మనుమలు వారాంతంలో కొంత హెచ్చుతగ్గు. ఈ హెచ్చుతగ్గులను అమ్మకాలకే వినియోగించుకొండి. మిర్చీ పసుపూ నూనెలూ మరికొంత తగ్గుతవి.

శుభముహూర్తములు

15 తేది (శ్రావణ శు॥ 18 బుధ వారం 11 గం॥ 50 ని॥ లకు వివాహ ఉపనయనములకు శుభం.

మిలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈ వారంలో 15 ఉదయంవరకు-మీరుచేసే ఆలోచనలకూ-జరిపే పనికీ సంబంధం ఉండదు. 12, 13 లో విశ్రాంతి అవసరం. ప్రారంభించిన పని సక్రమంగా ముగియదు. 14 ఆరోగ్య భంగం. ఆభరణంవల్ల విచారం కలుగుతుంది. సంఘవ్యవహారాలు విముఖంగా యుంటవి. నూతనయత్నం. పరిష్కారాలూ పైవారానికి మార్చుకోండి. 15, 16 లో అప్పులకు కలుగుతవి. శుభ సంప్రతింపులు కలుగుతవి. వస్త్రాలూ అలంకరణ వస్తువులూ కొంటారు. 17, 18 శుభవార్త ధనలాభం.

వృషభం (కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో 12, 17, 18 లో ప్రయాణప్రయత్నం నిర్విఘ్నంగా సాగవేరుతుంది. బుద్ధిమంతుల సలహా పొంది వ్యాపార ఉద్యమాలు నిర్విఘ్నంగా జరుపు కుంటారు. ఆరోగ్యం మేలుగా యుంటుంది. 18, 14 లో శుభకార్య ప్రస్తావనలు సాగవేరుతవి. యంత్రాలూ భూములూ కొనవానికీ అమ్మడానికీ అవకాశాలు ఎక్కువ. 15,16లో సంఘకార్యాలులేటూ మెదలవివ్వవు. ఆరోగ్యం కొంత తిగ్గుతుంది. ఉద్యోగ నాకరీల్లో శ్రమ ఎక్కువ. 17, 18 లో విందు వినోదాల్లో పాల్గొంటారు. 17 శుభవార్త.

మిథునం (మృగశిర 3, 4, పాదాలు ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో గ్రహబలం 16 వరకూ అనుకూలతను సూచించదు. కుటుంబంలో మనస్సునకు తొందరగ కలిగించే పరిస్థితులు కలుగుతవి. ఆర్థిక చిక్కులుఎక్కువ. ఆరోగ్యం కూడా కొన్నిగాయంతగుడు. విద్యార్థులుకనివిద్యా భంగం స్త్రీలల్లో విరోధాలు యుంటవి. అన్ని వ్యవహారాలనూ గమనించి యుండడం అవసరం. 17, 18 లో పనాయ పడగల మిత్రులను కలుస్తారు. సంఘ కార్యాలు విశ్రాంతినివ్వవు. పేరుప్రతిష్ఠలు హెచ్చుతవి. 17 శుభవార్త.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలో వృత్తి ఉద్యమ పరిస్థితులు విశ్రాంతినివ్వవు. స్త్రీలకూ-శిశువులకూ ఆరోగ్యభంగం కలుగుతుంది. 13, 14 లో ఆర్థిక లోపాలు సవరించుకొనగలుగుతారు. సంఘ కార్యాలు జయప్రదంగా యుంటవి. చక్కగా యోచించి వ్యాపారాలూ పెట్టుబడులూ చేయండి. 15,16లో ఆప్త పరాయంవల్ల లాభాలు పొంద గలుగుతారు. శుభపుణ్య కార్యాదుల్లో ప్రవేశం కలుగుతుంది. 17, 18 కార్యక్రమంలో నిర్ణయం కలుగదు.

సింహం (మ, పు, పు, ఉత్తర 1 పాదం)

ఈ వారంలో 12 ఒక కార్యాన్ని సాధించవానికి విశేష శ్రమ పడవలసి యుంటుంది. యింతకూ నెరవేరదు. 18, 14 లో కడుపు నొంటలు, శరీరంలో నొప్పులూ, సంఘ వ్యవహారాల్లో తొందరలూ కలుగుతవి. ఉద్యోగ నాకరీల్లో అధికారులను మెప్పించ లేక పోతారు. 15, 16 లో పరిష్కారాలూ నూతనయత్నం లాభకరం. 17, 18 లో ప్రయాణం ప్రాణభయ మున్నదని తెలుసుకుండండి.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో మీ వృత్తి ఉద్యమ పరిస్థితులు యింతుమిందు గత వారం లోలాగే యుంటవి. 12, 17, 18 లో ముఖ్య పరిష్కారాలూ నూతనయత్నం అనుకూలంగా ముగియకలవు. మొత్తం మీద కోర్టు కచేరీ విచారణ మొదలగు వాటిల్లో జాగ్రత్త అవసరం. 18, 14 లో శ్రమతో కూడిన ప్రయాణం చేయవచ్చు, 15, 16 లో సంఘంలో హోదాకు గురికావచ్చు. కొన జాగ్రత్త అవసరం. 17 శుభవార్త.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 12 వృత్తి ఉద్యమాదుల్లో లోపాలు పలుమారు మనస్సును కష్టింపకలవు. ఋణాన్ని గురించిన ఆలోచనలు తొక్కువగా యుంటవి. మనస్సునకు విశ్రాంతి అవసరం. 13, 14 లో యత్నకార్యాలు హుషారుగ కలిగి జరుపుకొంటారు. ఫలితంకూడా సంతృప్తికరంగా యుండకలదు. 15, 16 లో పరిష్కారాలూ, నూతనయత్నం లాభించకలవు. 17, 18 లో జాగ్రత్త కలిగికూడా యితరుల విషయమై మిత్రులతో కూడా చర్చించవద్దు. 18 శుభవార్త.

వృశ్చికం (విశాఖ 4 వ పాదం, అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారంలో 12 ఆప్తులను కలుస్తారు. శుభ వర్తమానం వింటారు. విందు వినోదాలతో మిత్రులతో సంతోషంగా కాలంగడుస్తుంది. 13, 14 లో యితరులకు చెప్పకోలేని వ్యథ మనస్సునకు కలుగుతుంది. కుటుంబ పరిస్థితులు తిన్నగాయుండవు. అగ్నివల్ల కాని విషపురుగులవల్ల కానీ భయం కలుగవచ్చు. 15, 16 లో పరిష్కారం లాభించకలదు. 17, 18 లో ఉద్యోగ నాకరీల్లో శ్రమఎక్కువ. వ్యాపారంలో సందేహాలు కలుగుతవి. 18 శుభవార్త.

ధనుస్సు (మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పాదం)

ఈ వారంలో 12 ఏ వ్యవహారాలనూ అంతిమంకొనవద్దు. స్పెక్యులేషన్ ప్రమాదకరం, శరీరం బలహీనంగా యుంటుంది. 13, 14 లో మిత్రులతో మంచి ఆలోచనలతో కాలంగడుస్తుంది. పెద్దల అభిమానం సంపాదించ కలుగుతారు. 15, 16 లో ఆర్థికంగా చలామణీ తగ్గుతుంది. ఇరుగు పొరుగుతో కలహాలు కలిగే సూచన లున్నవి. 17, 18 లో స్పెక్యులేషన్ పెట్టుబడులూ లాభించకలవు. 18 శుభవార్త.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈ వారంలో గత వారంలో కలిగిన లోపాలు చాలావరకూ సర్దుకొనగలుగుతారు. 12 మీ ఆలోచనలు కార్యక్రమంలో యుంటకలవు. వ్యాపార స్పెక్యులేషన్లు లాభించకలవు. 13, 14 లో ఖర్చులు మితియుండదు. అదుపారికి ఆశాభంగం. స్పెక్యులేషనులో ఆశాభంగం కలుగుతుంది. 15-16 లో శుభ పుణ్య కార్యాలు నిర్విఘ్నంగా సాగవేరుతవి. 17-18 లో కండ్లు నుంటలు, ఆకస్మికభాధ.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో గతవారంలో తగ్గిన ఆరోగ్యం కుదుటపడుతుంది. గత 3 సంవత్సరాల్లో మనస్సును వేధించిన ఆలోచనలు అగపడకుండా పోతవి. 12,17, 18 లో ప్రయాణం, ప్రాణాలు లాభకరంగా యుండగలవు. ముఖ్య మిత్రులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకొంటారు. 13, 14 లో వ్యాపార స్పెక్యులేషన్లూ పేకాటలూ లాభకరం. 15, 16 లో కుటుంబ ఖర్చులు అప్పులవారి వల్ల తొందరలూ ఎక్కువ.

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో 12 ఆరోగ్యభంగం. ఆశాభంగం. పిత్త వికారంవల్ల బాధ కలుగుతుంది. 13, 14 లో ప్రయాణం. ప్రయత్నాలు సుముఖంగా యుంటవి. మిత్రులు ఆదరాన్ని కల్పిస్తారు. 15, 16 లో పెట్టుబడులూ, వ్రాతలూ లాభించకలవు. 17, 18 లో స్పెక్యులేషన్ వదలండి. మొత్తంమీద ఆర్థిక సాంఘిక పరిస్థితులు గతి వారం తో కన్నా మేలుగా యుంటవి. 15 శుభవార్త.

ఎంగేజ్‌మెంట్లు

స్త్రీ సాహసం

వినోబా వారి "స్త్రీ సాహసం" మొన్న 7వ తేదీన న్యూఢిల్లీలో పత్రికా ప్రతినిధులకు ప్రదర్శింపబడింది. ఈ చిత్రానికి శ్రీ వేదాంతం రాఘవయ్య దర్శకుడు. అంజలీదేవి, నాగేశ్వరరావు, రేలంగి, శివరావు, కె. ఎస్. ఆర్., సూర్యప్రభ మొదలైన ప్రసిద్ధ నటీనటులు ఇందులో పాల్గొన్నారు.

జానపద చిత్రమైనప్పటికీ, స్త్రీ సాహసం చిత్రంలో కొంత కొత్తదనం ఉన్నది. తక్కిన జానపద చిత్రాల కథలవలె ఈ చిత్రంయొక్క కథను బాలుడు ముక్కల్లో టూకీగా చెప్పడానికి వీల్లేదు. సంఘటనలతో క్రిక్కిరిసి ఉండటమే కాకుండా, ఈ కథ ముందేమి జరుగుతుందో తెలియనివ్వని మలుపులతో కూడివున్నది. మొదట్లో కథకు ప్రాతిపదిక కల్పించేటప్పుడే ఒక చమత్కారం చేశారు. కథానాయకుడు (నాగేశ్వరరావు) నాయికను (అంజలిని) కథారంభంలోనే పెళ్లియాడుతూ, మూడు చిక్కు ప్రశ్నలను పెడతాడు: పుట్టింటిసామ్రాజ్యం అత్తింటిసామ్రాజ్యం పడకుండా మూడిక్యభవనం కట్టించాలని, తనకు తెలియకుండా, పాతివ్రత్యం చెడకుండా సంతానం కలగాలనీ, తాను ప్రేమించబోయే పిల్లను తెచ్చి తనకు పెళ్లి చేయాలనీ. ఈ అసాధ్యమైన షరతులను నాయిక ఎలా నెరవేరుస్తుందా, అనే తహతహతో ప్రేక్షకుడు కథ చివరి వరకూ చూస్తేనేగాని తృప్తిపడడు.

చిత్రంలో భరితభావంతమైన సన్నివేశాలు చూపించిన వారిద్దరు: రేలంగి, అంజలీదేవి. శివరావు ఎన్ని 'హాస్యస్పద' చేష్టలు చేసినా నవ్వించ లేకపోయాడు. నాగేశ్వరరావు గాంభీర్యంగల పాత్రల్లోకంటే పలాసా వేషాల్లోనే ఎక్కువ రాణిస్తాడనిపిస్తుంది. కొత్త తారా కి వరలక్ష్మీయందుయందు నుంచి అభివృద్ధిలోకి రాగలదనిపిస్తున్నది.

చిత్రంలో కథతర్వాత ఆకర్షణీయమైనభాగం సి.ఎస్.ఆర్. సుబ్బరామన్ గారి సంగీత దర్శకత్వం. ముఖ్యంగా కర్ణాటక ధోరణిలో ఉన్న ఒక జోలాపాటా, మరొకపాటా హృదయంగమంగా ఉన్నాయి. మద్రాసు వారి పంథామణుల చమత్కార పూరితంగా ఉన్నాయి. వేదాంతం రాఘవయ్యగారి దర్శకత్వం, బాగుగా ఉన్నది. మొత్తానికి ఈచిత్రం విజయం పొందగలదనడంలో సందేహం లేదు. నిర్దుష్టమైనకథ, చక్కని సంగీతం ఈ చిత్రాన్ని ప్రజారంజకం చేయగలవు. (ఎస్.ఆర్)

ఝూన్సీ కి రాణి

మిత్రర్వా మూవీటోను వారు నిర్మించనున్న చారిత్రక-చిత్రం ఝాన్సీ కి రాణి టెక్నికలర్‌లో తయారుకానున్నది. మనదేశంలో తయారయ్యే మొట్టమొదటి టెక్నికలర్ చిత్రం ఇదే: ఇదిపూర్తి అయ్యేవరికి, దాదాపు 50 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని అంచనా వెయ్యబడింది. టెక్నికలర్ చిత్రం తీయటానికి ఉన్న చిక్కు అంతా పూర్తిగా డబ్బుతో కూడుకొన్నది మాత్రమే కాదు. ప్రస్తుతం మనదేశంలో గల స్టూడియోలలో ఉన్న పరుపాయాలు టెక్నికలర్ చిత్రం నిర్మించటానికి సరిపోవు. ఇంగ్లండులో ఇందుకు అవసరమైన టెక్నిషియన్లు లేకపోవటం. సాహసాలతో కూడి, ఝాన్సీ కి రాణి-చిత్రం తీయటానికి ఇంగ్లండు అమెరికాలనుండి టెక్నిషియన్లను రప్పిస్తున్నాడు. వీరిలో ముగ్గురు ఎక్కడమీ బహుమతులు పొందినటువంటివారు. హాలీవుడ్‌లో ప్రసిద్ధికెక్కిన చిత్రనిర్మాత జడ్ లూ-చిత్రానికి సాహసాలతో కూడి తో పాటు నిర్మాతగా వుంటున్నాడు. 'గాన్ విత్ ది విండ్' చిత్రానికి ఫోటోగ్రాఫరుగా వున్న ఎర్నెస్టు హాలర్ లూ-చిత్రానికి కెమెరా మాన్. కళాదర్శకుడుగా బహుమతి పొందిన జార్జ్ కెంప్సన్ దీనికి కళాదర్శకుడు. ఈ చిత్రం ఇంగ్లీషులో కూడ తయారవుతున్నది. మిత్రర్వా వారి 'ఝాన్సీ కి రాణి' చిత్రంతో భారతదేశ చిత్ర రంగంలో కొత్త కళ ప్రారంభమవుతుందనటానికి సందేహంలేదు.

హిందీ

దక్షిణ భారత హిందీ ప్రచార సభవారి ముధ్యమ, రాష్ట్రభాష, ప్రవేశక, విశారద, ప్రవీణ పరీక్షలకు పోస్టు ద్వారా శిక్షణ గరపబడును పాఠ్య పుస్తకములు ఉచితము పూర్తి వివరములకు వ్రాయండు
హిందీ భవన్, మద్రాసు- 17

B. Sc. ఉపాధ్యాయురాలు కావలెను

ఖమ్మంమెట్టు, ఆంధ్ర బాలికా ఉన్నతపాఠశాలలో పనిచేయుటకు, అనుభవము గల B Sc ప్యాసయిన ఉపాధ్యాయురాలు కావలెను వివరములు కార్యదర్శిగారికి వ్రాసి జడయవచ్చును.

అమ్మకము

హైదరాబాదులో వాడబడి దిగుమతి చేయబడిన రెండు రస్టన్-హార్సస్లీ హారిజాంటల్ డీజిల్ ఆయిల్ యింజన్లు ఒకటి 22 హెచ్ పి 880 R. P. M, ఎలక్ట్రిక్ కైస్ట్ డిల్ (5 హెచ్.ఇ కైస్) ఇంకొకటి 5 హెచ్.ఆర్.ఇ. కైస్ 22 హెచ్ పి 845 R. P. M. పరిజనల్ ప్యాకింగులో ఫ్లాంజర్లు ఎక్విప్‌మెంటుతో కంప్లీటుగా వున్నది

తిరిపోతి, ఖరీదు కుదుర్చుకొనుటకు దినపత్రికవారిని సంప్రదించండ

యస్. యస్. రైల్వే జి. ఐ. పి. లో విలీనం

పూర్వాంగ చర్యలను గురించి అధికారుల సంభాషణలు

హైదరాబాదు, ఆగస్టు 10: దక్షిణ మధ్యరైల్వేకు నిజాం స్టేటు రైల్వే పశ్చిమప్రాంత రైల్వే విభాగానికి చెందిన జి. ఐ. పి. రైల్వేలో చేరిపోనున్నది.

ఈ విలీనం విషయమై ఇక్కడి రైల్వే అధికారులతో సంప్రతింపులు సాగించడానికి వచ్చిన జి. ఐ. పి. రైల్వే ఛీఫ్ ట్రాఫిక్ మేనేజరు యం. జి. అయ్యంగారు ఇ. జి. యస్. యస్. రైల్వే జనరల్ మేనేజరు టి. యం. జగతియానీగారిని కలుసుకొని మాట్లాడారు. ఈ విలీనం జరిగే నికరమైన తేదీ మాత్రం ఇంకా నిర్ధారణ కాలేదు. రైల్వేబోర్డు వారు త్వరలోనే ఆ తేదీ ప్రకటిస్తారు.

ప్రాంత ప్రయోజనంగా రైల్వేలను పునర్విభజన చేసే ప్రశ్న ఇండియా ప్రభుత్వంవారు ఎత్తినప్పుడు యస్. యస్. రైల్వే ఉద్యోగుల యూనియన్‌వారు స్వతంత్ర రైల్వేను ఏ ప్రాంతంలోనూ చేర్చకూడదని ప్రతిఘటించిన సంగతి పాఠకులకు తెలిసిన సంగతే.

ఈ పశ్చిమ ప్రాంత రైల్వేకు ప్రధాన కార్యస్థానం బొంబాయిలో వుంటుంది.

త్వరలోనే కళాశాలల్లో దేశభాషల్లో బోధన

తొలిచర్యగా వివిధపాఠ్య గ్రంథాలకూ ప్రాంతీయభాషల్లో అనువాదాలు

హైదరాబాదు, ఆగస్టు 10:— చరిత్ర, భూగోళము, సివిక్సు, శాస్త్ర శాస్త్రము, రసాయనశాస్త్రము, జంతుశాస్త్రము, వృక్షశాస్త్రము మొదలైన వివిధ విషయాలకూ సంబంధించిన పుస్తకాలను ఉస్మానియా విశ్వవిద్యాలయం అనువాదశాఖవారు హిందీ, తెలుగు, మరాఠీ, కన్నడభాషల్లో అనువాదం చేయిస్తున్నారని యివాళ తెలిసింది.

కళాశాలల్లో ఇంగ్లీషుకు మారుగా ప్రాంతీయభాషలను బోధనా భాషలుగా చేయడానికి ఇది తొలిచర్య.

ఉత్తరోత్తరా చదువులకు ఇబ్బంది లేకుండా అంతర్జాతీయ పారిభాషిక పదాలను అలాగే ఉపయోగించడానికి విశ్వవిద్యాలయం వారు నిశ్చయించారు.

హిందూపురానికి ఆహారమంత్రి రాక

హిందూపురం, ఆగస్టు 4: ఆహార శాఖ మంత్రి రోజు విజోరియాగారు నేటి వుదయం కెంగుంటకు మండికాయలో యిక్కడకువచ్చారు. అంతకుముందే యిక్కడవున్న ఆహారశాఖ కార్యదర్శి నుండరంగారు, జిల్లాకలెక్టరు టి. కె. జాన్సు, సబ్ కలెక్టరు ఎం. జి, పోలీసు మజిస్ట్రేట్ జి. విజయరంగం గార్లు, తదితర అధికారులు, కల్లూరిసుబ్బారావు, (ఎం. ఎల్. ఎ) పట్టణకాంగ్రెసు అధ్యక్షుడు కె. ఆర్. సత్యంగార్లు మంత్రి గారికి స్వాగతమిచ్చారు. పెన్న సముద్రతీర ప్రాజెక్టు పనులను పరిశీలించి వచ్చిన తరువాత మంత్రి గారు పేమాండిరాన్ని చూచి, సాయంకాలం స్థానికోన్నతి పాఠశాలలో ఏర్పాటైన సభకు హాజరైనారు. ఈ10 నాంచి తెగ్గిస్తున్న బియ్యం రేషన్ 2 ఔన్సులను వీలైనంత త్వరలో పునఃప్రవేశపెడుతుననీ, గోధుమల ధర - తగ్గించనుననీ కూడా పురపాలక సంఘంవారు తమ విజ్ఞాపన పత్రంలో మంత్రి గారికి విన్నవించారు. పట్టణ కాంగ్రెసు కూడా ఒక విజ్ఞాపన పత్రం సమర్పించింది. దీనికి సమాధానం చెప్తూ మన రాష్ట్రానికి బియ్యం కోటా హెచ్చించే టందుకు కేంద్ర ఆహారశాఖ మంత్రి మున్షీ గారు ప్రయత్నిస్తూనే వున్నారనీ, తాము యీ విషయం కేంద్ర మంత్రులతో మున్షీ గారికి వివరించి చెప్పి వారు మన కోటా పెంచేటట్లు చేయగలరని పట్టణాన్ని అభివృద్ధిచేసే విషయంలో ప్రజలు, పురపాలక సంఘం తీవ్రంగా కృషి చేయాలని అన్నారు. స్థానిక కాంగ్రెసు సంఘం ప్రభుత్వంతో కృషి చేస్తున్నందుకు తమమద్దతు వల్లడించారు. పట్టణ చేపలను పరఫరాచేసే కాంట్రాక్టును తగ్గించి వచ్చునట్లు చేయడానికి హుసేన్ (మునిసిపల్ కమిషనర్) గారి మాటను గురించి తగిన పుత్తరువులు జారీ చేస్తామని మంత్రిగారు చెప్పారు.

మదనపల్లిలో విద్యుదుత్పత్తి కేంద్రానికి శంకుస్థాపన

మదనపల్లి ఆగస్టు 11: దేశంలో మారుమూల గ్రామాలకు కూడా విద్యుచ్ఛక్తిని సరఫరా చేయటం ప్రభుత్వ ఆశయమని పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి భక్తవత్సలం గారు నిన్న నిక్కడి విద్యుదుత్పత్తి కేంద్రానికి శంకుస్థాపన చేసే సందర్భంలో అన్నారు. ఈ కేంద్ర నిర్మాణానికి ప్రభుత్వం మొట్టమొదటి దఫాగా రు 10,16,000లు మంజూరు చేసింది. రి ఏండ్లలోగా యీ వ్యయం రు 15,76,000 వరకూ పెరుగవచ్చు.

రెండేరోజుల్లో 12 మంది అగ్రనాయకుల పట్టివేత

ఆయుధాలూ, మందుసామగ్రీకూడాదొరికాయి

హైదరాబాదు, ఆగస్టు 10: కడెండు రోజులల్లోనూ పోలీసు బాగు హెచ్చుతూగా జరిపిన దాడుల మూలంగా హైదరాబాదు నగరం శివార్లలో కమ్యూనిస్టు దళసభ్యులకు తెలంగాణా కమ్యూనిస్టు అగ్రనాయకులు పట్టుబడిపోయారు. యస్. యం. జహీద్ రత్నయస్. వి. కె. ప్రసాద్ రావు, సాంబమూర్తి, లింగారెడ్డి మొదలైన వార్లందులో వున్నారు.

పి. ఐ. డి శాఖ తాలూకా నరసింహాచారి, పర్సింగ్ ప్రసాదుగార్ల జాయకత్వాన నడిచిన అజాదుల్లో లోపడన్ని ఆయుధాలూ, బోలెడంత మందుగుండు సామగ్రీ, బాటీచేసుకొని వచ్చిన కాగితపు బోలెడంతో అక్కడ ఎంతో కమ్యూనిస్టు సారస్వతమూ కూడా దొరికిపోయింది.

ఈ అరెస్టులతో కల్లోల ప్రాంతాలకు ఆయుధాల చేరవేత ఆగిపోవచ్చునని ఒకానొక పోలీసు అధికారి అన్నాడు.

అరెస్టయిన వీరందరూ ప్రస్తుతం చిరామంజిలో ఉన్నారు. వీరివందరినీ బహుశా ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద డిటెన్షన్‌లో పెడతారు.

గోల్కొండ కోటవద్ద ఇంకొకాయన అరెస్టు

సికింద్రాబాదు, ఆగస్టు 10. మొన్న మంగళవారం నాడు అరెస్టయిన కమ్యూనిస్టునాయకుడు బంకటేశ్వరరావు వద్ద కేరాలోపగకు చాలిన చాలా పారస్వతమూ, కొన్ని రహస్య పత్రాలూ పోలీసువారికి దొరికాయి.

ఆయన కైజాన్ని గురించిన వర్తమానం తెలియంగానే పోలీసువారు హైదరాబాదుకు సుమారు 8 మైళ్ళ దూరాన ఉన్న గోలకొండ కోటపరిసరంలో మకాయించిన ముట్టడించి ఆకమ్యూనిస్టు జాయకుణ్ణి ఆమాంతం పట్టివేశారు. కిమ్మనకుండా ఆయన పట్టుబడిపోయాడు.

ఆయనవద్ద కొన్ని ఆయుధాలూ, కొంతమందు పాయిగ్రి కూడా దొరికాయిగాని అని ఆట్టే అంత చెప్పుకోదగినవి కావు.

కోర్టుమీద కాశింరజ్వీ విశ్వాస రాహిత్యం

విచారణ ఆపిపెట్టండని అభ్యర్థన

సికింద్రాబాదు, ఆగస్టు 11: కడకోర్టులో వాదు విశ్వాసంలేదు. ఈ కేసును ఇక్కడినుంచి యింకొక కోర్టుకు మార్చమని హైకోర్టును కోరదలచుకున్నాను. కాబట్టి అందుకు తగిన వ్యవధికై కేసు వాయిదా కోరుతున్నాను. కొంతకాలం ఈ విచారణ ఆపిపెట్టండి" అని మాజీ మంత్రుల కేసులో ముద్దాయియైన విద్యార్థి కాశింరజ్వీ ప్రత్యేక న్యాయమూర్తి యస్. కమరయ్యగారికి ఇవాళ విజ్ఞప్తి చేసుకొన్నాడు.

నిజాం ప్రభువుమీదా తీసేసులో ఒక ముద్దాయిగా చేర్చమని నిందితులల్లో ఒకరను పెట్టుకొనినఅర్జీని విచారించడానికిగాను స్పెషల్ కోర్టు ఇవాళ ఉదయం సమావేశమైనప్పుడు ఈ సంగతి జరిగింది.

"ఇదివరకు తెలుపుతామని వాగ్దానం చేసిన విచారణలూకూడా ముద్దాయిలకు తెలుపకుండానే కేసును సాగించుకొని పోతున్న ఈ కోర్టులో నమ్మకమైన న్యాయం జరగదు. కారణమైన విచారణ జరుగుతుందనే నమ్మకంవాకు బొత్తిగా పోయింది. పైగా కోర్టువారు కొద్దిరోజులుగా ప్రాసిక్యూషన్‌వైపు మొగ్గుచూపుతూ, ముద్దాయిలపట్ల కాఠిన్యం ప్రదర్శిస్తున్నారు. కాబట్టి ఇక్కడినుంచి యీ కేసును ఇంకొక కోర్టుకు మార్చమని హైకోర్టును కోరదలచుకొన్నాను"నని రజ్వీ అన్నాడు.

ప్రత్యేక న్యాయమూర్తి ఆయన కోరికకు వప్పుకుంటూ కేసును 25-వ తేదీకి వాయిదా వేశారు.

బద్వేలులో తారురోడ్లు

స్థానిక సంస్థల శాఖాధికారి అనుమతి

బద్వేలు, ఆగస్టు 7: స్థానిక సంస్థల శాఖాధికారి టి. ప్రభాకరరావు నాయుడుగారు గత శనివారంనాడుతమ వూరి పంచాయతీ బోర్డు కార్యాలయాన్ని తనిఖీచేయవచ్చారు. ఇంతవరకు రు. 35/-లు మాత్రమే నెలవారీ జీతం పొందుతున్న పాకీవారికి రు. 80/-లు యిమ్మనీ, ఈ వూరిలో తారురోడ్డులు, బస్సుస్టాండుబడ్డ ప్రయాణీకుల కొరకు వర్తకులు మెడ్డలు వేయించుకుని జిల్లా పంచాయతీ ఆఫీసరును కోరారు యీ వూరి పంచాయతీబోర్డుకుసమాచారభవనం కట్టించేందుకుఅనుమతించారు. స్థానికోన్నతి పాఠశాలభవనం నిర్మాణం త్వరితగతిని పూర్తి చేయించటంలో పెద్ద ప్రముఖులు శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరారు. ప్రభాకరరావు నాయుడుగారి గౌరవార్థం ఎక్జిక్యూటివ్ ఆఫీసరు ఎన్. పెంచలయ్య, పంచాయతీబోర్డు అధ్యక్షుడు జి. వెంకటరాజు, బొమ్మిరెడ్డి ప్రభృతులు విందు చేశారు.

తుప్పువైనా, కొత్తవైనా తప్పు తప్పే

లైసెన్సు లేకుండా ఆయుధాలు ఉంచుకున్నందుకు శిక్ష

హైదరాబాదు, ఆగస్టు 10: కొత్తవి శుభ్రమైనవి ఉంచుకొంటే ఏంతతప్పో తుప్పుపట్టిన ఆయుధాలుఉంచుకున్నా అంతే తప్పు అంటూ హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచివారు ప్రభుత్వంవారు పెట్టుకొన్న దరఖాస్తుమీద యీ మాటారీ ఆనే ఒక మోటారు మెకానిక్కుకు వెయ్యి రూపాయలు జుల్మానా శిక్షపడింది. జుల్మానా చెల్లించనిపక్షంలో మూడు నెలలు కఠిన శిక్ష అనుభవించాలన్నారు.

లైసెన్సు లేకుండా ఒక స్టెన్ తుపాకీ, ఒక రైఫిలూ, ఒక పాతరకం తినదగ్గర పెట్టుకొన్నాడని ఇతనిపైన నేర మోపింపబడింది. అని అక్కరకు వచ్చేవి కొనని, తుప్పుపట్టిపోయిన బాధలనీ, పైగా అవి అసలు తనవి కావనేదనీ, ఇదో మళ్లీవచ్చి తీసుకుపోతానని ఎవరో ఒకస్నేహితుడు తన దగ్గర పెట్టిపోయాడనీ, మళ్ళీ అతడు అన్నప్రకారం రాకపోతే నేనేదనీ, దరిమిలాను పాకిస్తానుకే వెళ్ళిపోయాడనీ యాకూబారీ వాదించాడు.

యీ కేసును మొదట్లో విచారణ చేసిన ఛీఫ్ సిటీ మాజిస్ట్రేటు లైసెన్సు లేకుండా ఆయుధాలు ఉంచుకున్న నేరానికి ముద్దాయికి మూడు నెలలు కఠినశిక్షా, 3 వందల రూ.ల జరిమానా విధించాడు. అందుమీదట అప్రీలేటు కోర్టుకు అప్పీలు చేసుకోగా వారు 4 వందల రూ.ల జుల్మానా విధించారు. ఆ జుల్మానా చాలదనీ, దాన్ని పెంచవలసిందనీ ప్రభుత్వంవారు హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచికి రివిజన్ దరఖాస్తు పెట్టుకొన్నారు. దానిపై డివిజన్ బెంచివారి తీర్పిది.

తెలంగాణా శాంతి భద్రతల రక్షణ ఖర్చు

హైద్రాబాదుకు కేంద్రప్రభుత్వ ధనసహాయం

హైదరాబాదు, ఆగస్టు 10: తెలంగాణాలోని కల్లోల ప్రాంతాల్లో శాంతి భద్రతలను కాపాడడానికి సుమారు 40 లక్షల రూపాయలూ, ఆ ప్రాంతంలో రక్షణాచర్యలకు అభివృద్ధి పరచడానికి మరి 30 లక్షల రూపాయలూ హైదరాబాదు ప్రభుత్వానికి ఇవ్వడానికి ఇండియా ప్రభుత్వం ఒప్పుకొన్నట్లు తెలిసింది.

సాయం వచ్చిన పోలీసు దళాలు స్వస్థానాలకు పంపివేయడానికి నిశ్చయం

సికిందరాబాదు, ఆగస్టు 10: తెలంగాణా కల్లోలాల నివారణలో తోడుపడడానికై ఇతర రాష్ట్రాలనుంచి వచ్చిన పోలీసు దళాలను 1952 ఆఖరులోగా స్వస్థానాలకు పంపివేయడానికి హైదరాబాదు ప్రభుత్వం నిశ్చయించింది.

అలాగానే, ఈ పల్లె పారద్యోగదళాల స్థానాలను భర్తీ చేయడానికై తలా వెయ్యిమందితో కొడిత మూడు సాయుధ పోలీసుల పటాళాలను హైదరాబాదు ప్రభుత్వం వారు ఏర్పాటు చేయనున్నారు. వాటికి మనుషులను చేర్చుకోవడం అప్పుడే ప్రారంభం కూడా అయింది.

"రాష్ట్రం కావాలనటం ఉద్యోగాలకోసం కాదు"

కడపలో స్వామీసీతారాంగారి ఆంధ్రరాష్ట్ర ప్రబోధం

కడప, ఆగస్టు 9: "భాషా రాష్ట్రోద్యమం వుద్యోగాలకోసం, యితర భాషల వారిపై పగలు సాధించటంకోసం ఏర్పడిందేమోనని కేంద్ర ప్రభుత్వం అనుమానిస్తున్నట్లున్నది. అది ఎన్నటికీనిజంకాదు గ్రామస్వరాజ్యం వుపాదిగా విశేషంగా ప్రత్యేకమైన స్వరాజ్య పరిపాలనమే గాంధీగారు కన్నకల. ఆశలకు స్థిరమయిన రూపాన్ని ఆపాదించటానికి భాషాప్రయుక్త రాష్ట్రోద్యమం వుద్భవించింది." అని స్వామీసీతారాం నిన్న పాయంకాలం పోస్టాఫీసు మైదానంలో గాజుల పల్లి వీరభద్రరావుగారి అధ్యక్షతన జరిగిన సభలో వుద్ఘాటించారు. ఈ వుద్యమానికి జనసామాన్యం ఎన్నటికీ అడ్డు కావచ్చునని, అవరోధం కల్పించే వారంతా స్వార్థప్రయోజనాలకు బానిసలే వారేనని చెప్పారు. 16 తేదీన ప్రారంభోత్సవం చూడలను త్రిలో కాని, మహాపండిలో కానీ ప్రారంభం కావచ్చునని అన్నారు. స్వామి సీతారాం అంతకుముందు తిమ్మప్పందంతో యీ జిల్లాలోని ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, యర్రగుంట్ల, కమలాపురం వగైరా గ్రామాలలో రాష్ట్ర ప్రబోధం చేసివచ్చారు. స్వ. వి.

ఆంధ్రరాష్ట్ర సంపాదన

ఆంధ్రానంద యాత్ర ఉద్దేశ్యం

స్వామి సీతారాంగారి ప్రసంగం

మదనపల్లి, ఆగస్టు 11: "మా దేశభక్తులే స్వర్గారోహణ మొనర్చిన పుణ్యారోహణము రెండేళ్లు నిండకముందే సత్వరఆంధ్రరాష్ట్ర స్థాపన చేయాలనే ఉద్దేశ్యమును భారతిసర్కారు అసందిగ్ధముగా ప్రకటించ వలెననీ, ఆ స్థాపనకు అవసరమగు తతంగము జరుపుటకు తగినప్రయత్నాలు ఆరంభించవలెననియు, ఆంధ్రరాష్ట్ర స్థాపనకు అవాంతరములుగా చూపబడినవిషయములు అన్నిటిని క్రోడీకరించి పరాశీలనలు చేల్చుటకు ఒక ఉద్యోగిని నియమించి వారు చేల్చే పరాశీలనల పై ఆర్థికాధికారులనుండి పరిష్కరించుటకు ప్రసిద్ధన్యాయవేత్తను పంచాయితీ జారుగ నియమించి వలెననియు, ఈ పనులన్నీ ఆగస్టు 15 లోపల జరిపి, గాంధీజయంతిదినం అక్టోబరు 2-వ రాష్ట్రమును స్థాపించాలని" స్వామి సీతారాంగారు నిన్న పాయంత్రం గోళ్ళపేటలోలో జరిగిన పారవభలో ప్రకటిస్తూ తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఏమాత్రం విలంబనం జరిగినా ఏ రూపం తాలుస్తుందో చెప్పలేనని కూడా స్వామిజీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సభకు శ్రీ. కర్నలు శ్రీ టి. శంకరశాస్త్రిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ రాజా నరసింహారావుగారి ప్రార్థనాంతరం శ్రీ నేరి చలపతిగారు ప్రసంగిస్తూ సర్వోదయ సిద్ధాంతి మనకు ఆంధ్రరాష్ట్ర ఉద్యమమునకు గల సంబంధము తెలిపి, సర్వోదయ సిద్ధాంతము మీద రాజ్యంఏలుతూ ఉండిన భాషాప్రయుక్త రాష్ట్రాలకు ఈ అవస్థ పట్టేదికాదన్నారు గాంధీగారి మాటలను శ్రోతలకేక శోటల్లా కేకం చిక్కులుపాలు అవుతూనే వుండనిపూడా వారన్నారు. స్వామి సీతారాంగారు కోరిన ప్రకారం మూడు రాష్ట్రం ఇవ్వాలని కేంద్ర సర్కారును కోరాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

శ్రీ వి. రామ్. శాస్త్రిగారు మాట్లాడుతూ పండిట్ జవహర్‌లాల్ ప్రజాస్వామ్యవాది అనియు, ప్రజాభిప్రాయమునువారు కాదనరని, సెప్రూ దలచుకుంటే రాష్ట్రనిర్మాణం ఏమంత కష్టవిషయం కాదని అన్నారు. ఎవరు కాదన్నా స్వరాజ్యం ఎట్లా వచ్చిందో రాష్ట్రంకూడా అలానే ఏర్పడి తీరుతుందనీ, ఎవరూ దానిని అడ్డలేరని శాస్త్రిగారు చెప్పారు.

స్వామి సీతారాం ప్రసంగిస్తూ, ఆంధ్రోద్యమము ప్రారంభమైన నాటి నుండి నేటివరకు సవిస్తరంగా తెలియజేశారు. జూన్ 16 తేదీన జాయకులకు ఈ విషయమై లేఖ వ్రాశామనీ అందులో ఆగస్టు 15 లోగా ఉచితచర్యలు జరుగనిచో 16 తేదీనుండి సత్యాగ్రహం చేయ దలచినట్లు వ్రాసినామని చెప్పి అది దీర్ఘోపవాసమా ప్రాయోపవేశమా మరే రూపము బాల్యనో చెప్పలేమని ప్రభుత్వాన్ని హెచ్చరించినట్లు తెలియజేశారు.

ఇంతవరకు జానిపై సమాధానం రాలేదంటూ స్వామిజీ ఇల్లాఅన్నారు: ఈ సమస్య పరిష్కారం కాలేదనే చెప్పతప్పదు. పార్లమెంటు ప్రీకరిపబ్లిక్ అధ్యక్షుని వద్దనుంచి జవాబు వచ్చాయి ఉత్తరాలు ఎట్లా వున్నా ఒక్కఅంశంమాత్రం చెప్పగలము. నేటివరకు ఈ సమస్య పరిష్కారమగుచవలసి కనబడలేదు. అయిదు రోజులు గడువువుంది. 16 తేదీన ఏదో కార్యక్రమము జరిగి తీరవలసి వచ్చే ఇవ్వాళే ఉదయం ముఖ్యమంత్రిని కలుసుకున్నాను. వారికి జాబు జరిగిన సంభాషణను వ్రాసినాను ఇచ్చాను. అల్లాబదు 2 లోపల ఆంధ్రరాష్ట్రం ఏర్పడునట్లు చూడమని చెప్పాను. ఈ సందర్భంలో కొంతమంది ప్రభుత్వోద్యోగాలు మానుటకు, పన్నుల నిరాకరణకు, కరెన్సీ నిరాకరణకు సిద్ధపడుతున్నట్లు వారికి తెలియజేశాను. ఈ విషయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియ జేయటం నాదిధి. ముఖ్య మంత్రిగారు మేము చేయగలిగింది ఏమీ లేదని సమాధానమిచ్చారు. ఈవిషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. ఈ ప్రభుత్వం కూడా చేయతగ్గ కృషి చేయటకు సంసిద్ధంగా వున్నట్లు మనము అనుకోవచ్చు. ఇక కేంద్రసర్కారు పూనుకోవలసివుంది. భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడినా పెద్ద మార్పు ఏమీవుండదు. ఇప్పుడు 8 రాష్ట్రాలు 8 రాష్ట్రాలు అవుతాయి. ఒక్క రాష్ట్రం అదనంగా ఏర్పడితే చిక్కులన్నీ తీరిపోతాయి. ఆంధ్రరాష్ట్రం గూర్చిన రికార్డు యాక్షనూ తయారైవుంది. పంచాయతీజాబితా పెన్షన్ బోర్డులల్లో పరిష్కారమైపోతుంది. పండిట్ నెహ్రూ తిలమకంటే 80 శాతాలు కాదు గనుక మూడు రోజుల్లో ఏర్పాటు చేయవచ్చు. ఇటీవల రాజ్యాంగాన్నే రోజుల్లో పరిరించి పారేసారు. ఇప్పుడుమరుస్సు వచ్చిన వారందరికీ ఓటు అధికారం వచ్చింది. ఓటు అంటే రాజ్యాధికారం సంక్రమించింది యథాప్రకారాలా అనే తోచాలిని. ప్రజలమాట్కును ఎవరూ కాదనలేరు. అందులో సుమారు 50 ఏళ్ళనుండి జరుగుతూ వున్న ఈ విషయాన్ని నిరాకరించుటకు వీలు లేదు. కొంతమంది వ్యక్తి లేకగా పుణ్యారంటూరు. కాని 80 కోట్ల జనంతో సుమారు 8 లక్షల మంది త్యాగంవల్ల స్వరాజ్యం వచ్చింది. అలాంటి అవకాశంకోసమే వుందని అన్నారు.

శ్రీభాగవతుల లక్ష్మీనారాయణగారు దేశం యిప్పుడు క్లిష్ట పరిస్థితుల్లో వున్నందున స్వామిజీ తాను తలపెట్టిన కోరదీక్షను కొంత కాలంపాటు వాయిదా వేయాలని కోరుతూ ఒక తీర్మానమును ప్రతిపాదించారు. సభాధ్యక్షుడు ఆ తీర్మానం త్రోసివేశారు.

తర్వాత "నేడిచట సమావేశమైన మదరాసు పౌరులు సత్వరంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడాలని కోరుతున్నారు" అని శ్రీ ఎస్. వి. రంగారావార్యులు గారు ప్రతిపాదించిన తీర్మానము ఆంగీకరించబడింది.

శ్రీ వెంకటాచలం గారు కూడా స్వామిజీ తమ నిర్ణయమును కొంతకాలం వరకు వాయిదా వేసుకోవాలని అన్నారు.

అధ్యక్షుడు శ్రీ శంకరశాస్త్రిగారు సభను ముగింపుచేస్తూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడాలనే కోరికలో నే మదరాసు చేరిన ఆంధ్రరాష్ట్రం అనేది నిర్వివాదాంశమని అన్నారు.

ఎన్. జి. రంగారావు ప్రకటన

నిడుబ్రోలు, ఆగస్టు 7: ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఆవిర్భావార్థం స్వామి సీతారాంగారు కోరినట్లు ప్రయత్నాలు చేయబోయే ప్రాయోపవేశాన్ని పురస్కరించుకొని ఎన్. జి. రంగారావుగారు దిగువ ప్రకటన చేశారు.

"గాంధీజీ అనుచరులలో ముఖ్యుడైన స్వామి సీతారాంగారు ప్రాయోపవేశం చూచితే ఆంధ్రాభిమానులందరూ ఆందోళనపడకమానరు. స్వామిజీ గారు తొందరపడి యీ చర్యకు దిగరేదు. కాలకాలం క్రమమే వారు తమ ఈ నిర్ణయాన్ని తెలిపివున్నారు. దేశభక్త కొండా వెంకటప్పయ్యగారి నిర్యాణకాలంలో వారి యిష్టప్రకారమైన స్వరాష్ట్రాన్ని ఒక్క ఏడాదిలోగా సాధిస్తానని స్వామిజీ ఆనాడే తీర్మానించారు. భారత ప్రధాని నెహ్రూగారుమాత్రం, తాము, తమ ప్రభుత్వం, ఇతర కాంగ్రెసువాయకులు బాధ్యతవహించిన భాషాధారక రాష్ట్రనిర్మాణం- అందులోనూ ముఖ్యంగాఆంధ్రరాష్ట్ర నిర్మాణం - విషయం వచ్చినప్పుడల్లా దేశానికి వచ్చిపడ్డ ఏదో ఒక సమస్యగా రూపొంది, యిప్పుడు కాదంటూ కూర్చున్నారు. ఏ సమస్య లేకుండా నెహ్రూగారు ఆంధ్రరాష్ట్రం ఇచ్చేందుకు సంసిద్ధంగా వుండగల తరుణం దొరుకుతే కాని వస్తుందా? ఈ లోగా మాత్రం ఆంధ్రులు ఒకదాని తరువాత మరొకదాని విషయంలో నిరాశల పాలు అవుతూనే వున్నారు. కృష్ణా-పెన్నాలు ప్రాజెక్టు నిర్మాణానికి గానూ కృష్ణానది నీటిని ఆంధ్రజిల్లాలకు దూరంగా, మద్రాసు ప్రాంతంలోని ఏ రెండు మూడు జిల్లాల బాగుకోసమో పట్టుకుపోబడుట. ఆంధ్రులకూ యిటీవల జరిగిన అన్యాయం. ప్రభుత్వం కృష్ణా రివర్యాయర్ ప్రాజెక్టును పూర్తిగా విస్మరించటం అంతకంటే అన్యాయం.

ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పరచటానికి గాను, ప్రాథమిక చర్యలన్నీ ఎలాగూ పూర్తి అయి వున్నాయి కాబట్టి, భారత ప్రధాని యిప్పటి చేయవలసిందల్లా విధిజనసంఘ నిపుణులపై అంతిమ నిర్ణయాలు చేయటం. నెహ్రూగారు యిది పాటించి ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టగలరని ఆశిస్తున్నాను."

కాళేశ్వర రావుగారికి నిజలింగప్ప లేఖ

విజయవాడ, ఆగస్టు 8: జనరల్ ఎన్నికలకు పూర్వమే ఆంధ్ర కర్ణాటక రాష్ట్రములను ఏర్పరుచుమని కోరుతూ విశాలాంధ్ర మహాసభ అధ్యక్షుడు అయ్యదేవర కాళేశ్వరరావు ఎం.ఎల్.ఎ. గారు కాంగ్రెసు అధ్యక్షునికి యీ 1న ఒక లేఖవ్రాశారు. వీరాలేఖలో సూచించిన మార్గాలతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు, పార్లమెంటు, వర్కింగ్, కమిటీల సభ్యుడు అయిన ఎస్. నిజలింగప్పగారు కాళేశ్వరరావుగారికి యీ రీవ ఒకలేఖ వ్రాశారు. ఈ విషయం తాము వర్కింగ్ కమిటీలో పూర్తిగా సమ్మతి చేయగలమని కూడా స్పష్టంచేశారు.

సంధ్యాలలో ఆంధ్రరాష్ట్ర ప్రబోధం

సంధ్యాల, ఆగస్టు 6: గత పోమవారం స్థానిక పీపుల్స్ ఎసోసియేషన్ ఆవరణలో కాదరబాద్ వరసింగ రావుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో స్వామి సీతారాంగారు ఆంధ్రరాష్ట్ర ప్రబోధం చేశారు. సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని అభిలషిస్తూ, స్వామి సీతారాంగారి వుద్యమాన్ని బలపరుస్తూ స్థానిక ప్రజలు తీర్మానాలు చేశారు. స్వ. వి.

తెనాలి పురపాలకసంఘ సమావేశం

తెనాలి, ఆగస్టు 7: పురపాలక సంఘ సభ్యులు సైర్మన్ పన్నపనేని వెంకటరావుగారి అధ్యక్షతన యిటీవల సమావేశమై స్థానిక వ్యాయవాది బుర్రా రామమూర్తి పంతులు, వ్యాయవతి నారాయణ మూర్తిశర్మల మృతికి సంతాప తీర్మానాలు చేశారు. మునిసిపల్ కమిషనర్ వి. సుబ్బయ్యచౌదరిగారి భార్య మృతికి సంతాపం ప్రకటిస్తూ తమ సానుభూతిని కమిషనర్ గారికి తెలియ చేశారు. (స్వ. వి.)

పొగాకు సుంకం వసూలు

వ్యాపారస్థుల సమాలోచన

బొంబాయి, ఆగస్టు 10: పొగాకుపై ఎక్కువ సుంకం కేట్టను నిర్ణయిస్తూ భారత ప్రభుత్వం కంటే బడ్జెట్ ను ఆమోదించటానికి కొంత కాలం ముందుగా, ప్రతిపాదించి వున్నది. తర్వాత బడ్జెట్‌లో ఆరట్లు ఆమోదించబడినది. ప్రభుత్వం ఆ కొత్త రేట్లతో తాము పెంచుట మూచించిన లేదనుంచే వసూలుచేస్తున్నది. బడ్జెట్ ఆమోదించబడిన తర్వాతనుంచే కొత్తరేట్లు వసూలుచేయాలి కాని, దానికి ముందరి కాలంలో వసూలుచేయరాదని వాణిజ్య వర్గాలు భావిస్తున్నారు.

అనుందరి కాలానికి కొత్తరేట్లను వసూలుచేయకుండా ప్రభుత్వాన్ని నిరోధించే మార్గాలను అన్వేషించే నిమిత్తం దేశంలో అన్ని భాగాలనుంచీ పొగాకు వ్యాపారస్థుల ప్రతినిధులు ఇక్కడ సమావేశం అవుతున్నారు. ఈ సమావేశాలు అన్యాయమని దేశమంతటా ఆందోళన జరుగుతున్నది. మధ్య ప్రదేశ్ వంటి రాష్ట్రాలు, అట్లా సుంకం వసూలుచేయకుండా వ్యాయస్థానాలనుంచి 'స్టే ఆర్డర్లు'ను కూడా వ్యాపారస్థులు తెచ్చుకున్నారు.

తూర్పు గోదావరి జిల్లా ప్రజా పార్టీ అడ్‌హాక్ కమిటీలు

కాకినాడ, ఆగస్టు 8: ఈ నెల 6 వ తేదీన ఇచ్చటి కాకాయమ్మగారి హాలులో తూర్పు గోదావరి జిల్లాప్రజాపార్టీవారు సమావేశమై జిల్లా తాలూకాల అడ్‌హాక్ కమిటీలను ఏర్పరచుకొన్నారు. జిల్లా లోని అన్ని ప్రాంతములనుంచి సుమారు నూరుమంది కార్యకర్తలు యీ సమావేశము నకు హాజరైనారు. (స్వ. వి.)

ఆహార విరాళం

అనంతపురం, ఆగస్టు 7: ఆహార శాఖ మంత్రిగారి విన్నపాన్ని మన్నించి నీలకంఠపురం గ్రామస్థుడు శ్రీ రామిరెడ్డిగారు తమ ఆహారంలో కొంతమిగిల్చి కే పల్లాలపల్లు జిల్లా కలెక్టరు గారి వద్ద చేసినట్లు తెలిసింది. ఇలాగే మరి కొందరుకూడా పాటుపు చేసిన ఆహారధాన్యాలను విరాళాలుగా యిచ్చారు. (స్వ. వి.)

చంద్రాస్టూడియో దరఖాస్తు

మదరాసు, ఆగస్టు 8: లైసెన్సును పునరుద్ధరించునట్లు, కొత్తగ లైసెన్సు ఇచ్చునట్లు కార్పరేషన్‌కు పుత్తర్వు ఇప్పించ గోరుతూ చంద్రా ఆర్టుస్టూడియో వాళ్ళు చేసుకున్న అర్జీని న్యాయమూర్తి స్వామి నాయుడుగారు నిన్న కొట్టివేశారు.

చంద్రాస్టూడియో 1946-47-47-48ల లో కార్పరేషన్, ఇతర లైసెన్సులను పొంది నడుపుతున్నారు. 48-49లో లైసెన్సును పునరుద్ధరించ గోరుతూ కంపెనీ దరఖాస్తు చేసుకోగా కమిషనర్ నిరాకరించారు. కార్పరేషన్ ఆరోగ్యస్థాయి సంఘం కొన్ని సరతులతో తాత్కాలికంగా లైసెన్సు ఇచ్చింది

ఆంధ్రారమాట్
ఆంధ్ర ఇండస్ట్రియల్ సిండికేట్ LTD.
ICI-15. విజయవాడ-1 P.Arts.

గర్భిణి స్త్రీలు

సుఖప్రసవమునకు, ఆరోగ్య సంతానము కలుగుటకు "అమృత సంజీవిని మాత్రలు" పేరుపొంది నది. వేవిళ్లు, విరోరము, నిస్సత్తువ తగ్గిస్తుంది. అన్నము హితవు చేస్తుంది.

చంటిపిల్లల

విరేచన, జ్వరము, వ్యాధులు, ఆకలిలేమి నివారణకు తగ్గిస్తుంది. అంతేకాదు - కష్టంగా కాన్పితో విరేచనమగుట, అజీర్ణం, పాలుకక్కుట, కడుపుబ్బు తగ్గించి ఆరోగ్యం కలుగజేస్తుంది.

శ్రీ భుజంగరాయ వైద్యశాల,
కాళ్లకేరు-తూర్పు గోదావరి.

ఆయుర్వేదాచార్య
శిష్ట సుబ్రహ్మణ్యశాస్త్రిగారి
సిద్ధమకరధ్వజ తులం 1-కి రు 60-0-0
పూర్ణచంద్రోదయం రు 20-0-0
పై రెండు ఔషధములకు బంగారు భాగము విడిగా యివ్వబడును.
క్యాటలాగు ఉచితము.
ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం,
బ్రాంచ్ షాపు :: గుంటూరు.

పాలసుగంధి లేహ్యం

పసిపిల్లలకు పేహరిదాయకం, మచ్చలు, కురుపులు, చర్మవ్యాధులు, జ్వరం, మలబద్ధము, కీళ్లనొప్పులు మొదలగు వ్యాధులను నివారించుటలో అద్భుతమైనది. 2 డబ్బీలు కొనుము. 20 తులముల డబ్బీ రు. 2-0-0; పోస్టేజి ప్రత్యేకము.
పి.సి.వి. అండ్ కంపెనీ, ఆయుర్వేద సదనం, పెరిదేపి. (నెల్లూరు జిల్లా.)

నిలిచిపోయిన బహిష్టు

ఏ కారణంవల్ల బహిష్టు నిలిచిపోయినా రితువైన వల్ల తిరిగి వచ్చువరుతుంది. తప్పక 24 గంటల్లో గుణ మిచ్చును. గ్యారంటీ రు 5/-లు. వి.పి. రు 1/- పోస్టేజీమీద రు 20/- వి.పి. రు 1-8-0

బలవర్ధిని

"శుక్రరాజ్" పరమాణు బలమునకు శ్రేష్ఠమైనది శాశ్వతంగా అమోఘమైనగుణ మిచ్చును గ్యారంటీ. రు 5/- వి.పి రు 1/-
BHARATI OUSHADHALAYA
126-2 Hazra Road Calcutta 26 (A.P.M)
స్టాకిస్టులు: మిల్లర్ & మిల్లర్,
157, బ్రాడ్వే, మద్రాసు.

బంగారం ఉచితం

మా అమెరికన్ మ్యాగోలా వ్యాప్తికరకలానికి 6 డైమండ్‌కలర్ గాజులు, కొత్తరకమైనవి ఒక పెద్దగొలుసు, ఒక జత చెవిపోగులు, రెండు బొంబాయి స్టాంపు నిలిపుంగరాలు ఇలాగు తలాల మ్యాగోల్డుగల కాంపిల్‌పెట్టె ఉచితంగా యివ్వబడును. విశ్వయించుటమాత్రము ఉచితము మ్యాగోలకు కాంపిల్‌పెట్టెకు వేరే ప్రాయంది. ఈ మంచి తరుణం పోగొట్టుకొనకుండుటకు వెంటనే వ్రాయండి.
IMPERIAL CORPORATION, (A P.M.)
Halka No. 22, Amritsar.

ధనము కావలెనా ?
నెలకు రు. 250/-లు. అరువుమీద కలకరులు యివ్వబడును. వెంటనే వ్రాయండి.
MIDLAND TRADING Co. Ltd.
P. Box 16605, Calcutta-4.

గవోక్వెల్
ఉన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి

గ్రామసింహమందుకలిగిన
తిరుగులేనిరామబాణం

శ్వాస-ఉక్కనతిరకరకు ప్రాణరక్షణ
పీసా 1-కి రు 10/-లు. ఖర్చులు వేరు

తెలుగుమందుడిపో రిజిస్టర్డు

కాశ్మీర్
ఉన్నిదగ్గులకు ఔషధమైనది
గిరిజా & కో, రాజమండ్రి

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, Madras.

క్రీడారంగం

బొంబాయి టేబుల్ టెన్నిస్

బొంబాయి, ఆగస్టు 10: బొంబాయి రాష్ట్ర టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్పునందు నేడు జరిగిన ఆటల ఫలితాలిట్లున్నవి: స్త్రీలు- సింగిల్సు పైనలు నందు మిసెస్ విజయ రాజగోపాలన్, మిసెస్ సూలీ వాడిక్ వాలాను ఓడించెను. పురుషులు సింగిల్సు సెమీ పైనల్సు నందు యు. ఎం. చంద్రాజా, ఎం. వి. ఎస్. విఠల్‌ను కె. జయంత్, ఎస్. కె. ఠాకర్‌ను ఓడించాడు. పురుషులు డబుల్సు సెమీ పైనల్సునందు ఎం. వి. ఎస్. విఠల్, డి. హెచ్. కపాడియాలు డి. పి. పంపత్, పోలీప్రసాదులను; యు. ఎం. చంద్రాజా, డి. పి. పోయయ్యలు కె. జంత్, ఫింప్రకాశ్‌లను ఓడించారు. నేడు ఆదివారంనాడు స్త్రీలు డబుల్సు పైనలునందు మిసెస్ విజయ రాజగోపాలన్, రూబీ పతకాలాలు, సూలీ వాడిక్ వాలా, ఎనిడ్ బొకారోలను ఓడించారు. పురుషుల డబుల్సు సెమీ పైనల్సు నందు యు. ఎం. చంద్రాజా, మిసెస్ విజయ రాజగోపాలన్‌లు, కపాడియాలు, ఎనిడ్ బొకారోలను ఓడించారు. డి. పి. పంపత్, ఆర్. పతకాలాలు, కె. జయంత్ సూలీ వాడిక్ వాలాలను ఓడించారు.

మదరాసులో ఫుట్‌బాల్ ప్రదర్శన ఆట

మద్రాసు, ఆగస్టు 11: మధురజిల్లా ఫుట్‌బాల్ సంఘం జట్టునకు మద్రాసు జట్టునకు నిన్న పాయింట్ కౌంటీ ఇక్కడి ఫుట్‌బాల్ ప్రదర్శన ఆట జరిగింది. ఇందులో మధుర జట్టు 2-1 గోలులతో గెలుపొందింది. ఈ ఆట ప్రేక్షకులకు మంచి ఉత్సాహం కలిగించింది.

ఇంటర్ యూనివర్సిటీ హాకీ

ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ హాకీ టూర్నమెంటు 1952 జనవరి 15 నుండి 26వరకు బాంబే యాలో జరుగుతుంది.

మద్రాసురాష్ట్ర బాడ్మింటన్ లీగ్ పోటీలు

మద్రాసు, ఆగస్టు 10: మద్రాసు రాష్ట్ర బాడ్మింటన్ లీగ్ సెమీ పైనల్సు పోటీ 12వ తేదీ ఆదివారం ఉదయం 6 గం 30 ని లకు పెద్దపురి ఆంధ్ర మహాసభ ఆట స్థలంలో జరుగుతుంది. ఇందులో బ్రాడీస్ యూత్ పెడ్ క్లబ్బు సరస్వతి బాడ్మింటన్ క్లబ్బు అడుతవి. ఈ రెండింటిలో గెలుపొందిన జాటి 2, మూడ్రస్ బాడ్మింటన్ క్లబ్బునకు 15వ తేదీన పైనలుఆట జరుగుతుంది.

థామస్‌కప్ బాడ్మింటన్

బొంబాయి, ఆగస్టు 8: థామస్‌కప్ బాడ్మింటన్ టూర్నమెంటులో ఆస్ట్రేలియాతో పోటీచేసే ఇండియా జట్టుకు మేనేజరుగా కాస్కిరోగోమెక్ నియమిస్తుడైనాడు. ఇండియా జట్టులో సభ్యుడుగా ఎన్నుకొనబడిన గజనవీ హిమ్మాద్రీ పోటీనుండి ఉపసంహరించుకున్నాడు. నేడిక్కడ సమావేశమైన అఖిల భారత బాడ్మింటన్ సంఘానికి కెనిక్ విదేశ పర్యటనల ఉపసంఘం హిమ్మాద్రీ స్థానంలో మరొకరిని నియమించకుండా ఉండడానికిగా నిశ్చయించినది.

రేడియో

ఆగస్టు 13 సోమవారం

వి జ యు వా డ

ఉ: 7 తెలుగున వా: 7-15 మద్రాసు (వి) వరకు 7-30 మద్రాసు వరకు 8 ఆంగ్లమున వా.
మ: 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు వ్యావసరయితకల కట్టమంచి రామలింగారెడ్డి ప్రవంగం ఎస్. ఆర్. చందూర్. అందగానము 1 మద్రాసు (వి) వరకు 1-30 ఆంగ్లమునకు 1.40 హిందీలో వా: 1-50 తెలుగున వా: 2 మద్రాసు (వి) వరకు 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు ఆంగ్లమున. 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు సాధారణ జంతువులు కోతులు గద్యకరక కాకి పర్వము వ్యాయామ పాఠము.
సా: 5-30 ఛిదకరం అవధ్యాయ. 6 ఆంగ్లమున వా: 6-10 ప్రాథమిక ప్రకటనలు వాతావరణము 6-20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6-30 గ్రామస్థుల కార్యక్రమం ప్రజాప్రాతిపదిక పట్టణం ప్రాథమికపాఠశాలా ప్రవంగం పవ్యకావ్య పఠనము రచన శ్రీ శ్రీ విశేషాలు ప్రకటనలు దరణ వాతావరణము 7 తెలుగున వా: 7.15 గ్రామస్థుల కార్యక్రమం కథాదిక సంగీతకచేరి 7.45 శ్రేయోరాజ్యము సామాజిక కథక ప్రవంగం వి. రాధాకృష్ణమూర్తి. 8 కంఠి కుప్పరామారావు వీణ. 8-20 చిరకం అవధ్యయ 8.40 కంఠి కుప్పరామారావు వీణ 9 ఆంగ్లమున వా: 9-15 ఆంగ్లమున ప్రవంగం 9.30 ముగింపు.

మ ద్రా సు (ఎ)

ఉ: 7 హ్యాగతము 7.30 వీలా రామమూర్తి 8 ఆంగ్లమున వా.
మ: 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 1 పిహాగామంటి తమిళమున 1.30 ఆంగ్లమున వా: 1-40 హిందీలో వా: 1-50 తెలుగున వా: 2.10 (వి) వరకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు ఆంగ్లమున 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4-30 పాశ్చాత్య సంగీతం (రి).
సా: 5-30 మాయవరం వి. వరస్వతి 6 ఆంగ్లమున వా: 6-10 ప్రాథమిక ప్రకటనలు వాతావరణము 6-20 ఎం. పద్మావతిఅయ్యర్ 7 ఎస్. రామమూర్తి 7-30 ఆంగ్లమున ప్రశ్నోత్తరమలు కార్య క్రమం 7-50 విద్య (రి) 8 (వి) వరకు 8-30 టి. కె. రామస్వామి 9 ఆంగ్లమున వా: 9.15 (వి) వరకు 10.30 ముగింపు.

మ ద్రా సు (వి)

ఉ: 7 తెలుగున వా: 7-15 ఎస్. జి. శిష్టప్ప (రి) 7-30 (ఎ) వరకు.
మ: 12 కార్మికుల కార్యక్రమం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు వ్యావసరయితకల కట్టమంచి రామలింగారెడ్డి ప్రవంగం ఎస్. ఆర్. చందూర్ అందగానము 1 కీత మాధిక (రి) 1-30 (ఎ) వరకు 1-40 వీణ సంగీతం ఎం. ఎస్. సరోజని వి. ఎస్. జయరామన్ వాయిస్తారు 1-50 తెలుగున వా: కార్మికుల కార్యక్రమం 2-15 (ఎ) వరకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు సాధారణ జంతువులు కోతులు ప్రవంగం గద్యకరక కాకి పర్వము వ్యాయామ పాఠము.
సా: 5.30 (ఎ) వరకు 6.20 పాయంసంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం ప్రజాప్రాతిపదిక పట్టణం ప్రాథమిక పాఠశాలా ప్రవంగం పవ్యకావ్యపఠనము రచన శ్రీ శ్రీ విశేషాలు ప్రకటనలు దరణ వాతావరణము 7 తెలుగున వా: 7-15 గ్రామస్థుల కార్యక్రమం కథాదిక రచన వి. పి. రామరాజు 7.30 ఆంగ్ల సమ్మేళనము 7-45 మంయాళమున ప్రవంగం 8 ఎ. ఆర్. సుందరం 8-30 (ఎ) వరకు 9-15 ఉత్తర్ణాటక రచన వి. కనకానంద 9-30 టి. కె రామచంద్రన్ వయలిన్ 10 వీణపాటలు (రి) 10-30ముగింపు.

హై ద్రా బా డ్

ఉ: 7 తెలుగున వా: 7-15 తెలుగు హిందీలో వేద కార్యక్రమ సమీక్ష 7.20 హిందీ పద్యపారాయణ 7.50 తమిళగ్యాపిపారీ 8 ఆంగ్లమున వా: 8-15 కీత రామమణి 8-25 తమిళగ్యాపిపారీ 8.45 కీత రామమణి.
మ: 12-30 కీర్తనాలాపం (రి) 1 మహిళా సమాజం ప్రజాక్షేమ వనితల కథని ప్రవంగం కాళీయ సంగీతం మూలి పి. కాపు సౌందర్యపోషణ ప్రవంగం 1-30 ఆంగ్లమున వా: 1-40 గేయమాలిక (రి) 1.50 తెలుగున వా.
సా: 5.30 కన్నడమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా: 6-10 ప్రాథమిక ప్రకటనలు 6-20 కె. రాజలక్ష్మి 6-35 ఈ వారం చేయదగు క్షేత్రం ఉత్తరాంకి జవాబులు 6-45 గ్రామీణ కీర్తనలు పి. పీత ఎ. పాపిత్రి 7 తెలుగున వా: 7-15 గ్రామీణ స్థలపురాణం కొండాపురం దూపకథను రచన కె. వెంకటరావారి మన రాష్ట్రమం కృతపాయ సంపద ప్రవంగం టి. వి. రమణారావు విశేషాలు వాతావరణము 8-15 ఉత్తరాశా ప్రవంగం 8-30 కీర్తనలు వి. పీత ఎ. సావిత్రి 8.50 ఆంగ్ల సమ్మేళనము 9 ఆంగ్లమున వా: 9.15 హిందీలో వా: 9.30 ఆకాశవాణి (రి) 10-15 ముగింపు.

చిత్తూరుకుభక్తవత్సలం సంజీవరెడ్డి గార్లరాక

జిల్లాబోర్డువారి సన్మానం

చిత్తూరు, ఆగస్టు 9: మద్రాసు ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి గౌ॥ భక్తవత్సలం, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డి గారలు ముద్రాసునుంచి యీ ఉదయం యిచటికి వచ్చారు. జిల్లాబోర్డు అధ్యక్షుడు చెంగల్రాయ నాయుడు, బోర్డు సభ్యులు, జిల్లా కలెక్టరు శ్రీ రామచంద్రన్ డి. యస్. పి. అయ్యారు నాయుడు తదితర ప్రభుత్వ ఉద్యోగులు సముచిత స్వాగతమిచ్చారు.

ఉదయం 10 గంటలకు జిల్లాబోర్డు భవనంలో బోర్డు తరపున అధ్యక్షుడు చెంగల్రాయనాయుడుగారు యీ ఉభయులకు స్వాగతపత్రం సమర్పించి పుష్పమాలలు వేశారు. మంత్రి భక్తవత్సలంగారు స్వాగత పత్రానికి సమాధానమిస్తు ప్రభుత్వం జిల్లాలో నివసించు ప్రజల సౌభాగ్యానికి చేస్తున్న పనులను, యీ రోండ్లలో ప్రభుత్వం సాధించిన కార్యక్రమాలను సమీక్షించారు.

సంజీవరెడ్డిగారు స్వాగత పత్రమునకు సమాధానం చెబుతూ, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని హోదాలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న సంబంధాలనుబట్టి, యీ జిల్లాబోర్డు అభివృద్ధికి ప్రభుత్వ సహాయం లభించేందుకు తోడ్పడితామని అన్నారు.

వ్యవసాయదార్లతో మంత్రిగారి చర్చ

ఈ సాయంత్రం 8 గంటలకు మంత్రి భక్తవత్సలంగారు కలెక్టరు మొదలైన ప్రభుత్వోద్యోగులతోనూ, జిల్లానుంచి వచ్చిన రైతులతోనూ సంప్రదించి వ్యవసాయదార్లకుగల కొరతలను తీర్చవానికి సహాయం చేస్తామని చెప్పారు.

బళ్లారిజిల్లాలో రెవెన్యూ మంత్రి పర్యటన

అలూరు, ఆగస్టు 8: మద్రాసు రెవెన్యూమంత్రి గౌ॥ హెచ్. సీతారామరెడ్డిగారు మూడు రోజులుగా బళ్లారిజిల్లాలో పర్యటిస్తున్నారు. చింతకుంట హార్డ్‌గేరి, హాలహర్వి గ్రామముల పథలలో ఉపన్యసించి, ఇవటికికచ్చిన సందర్భములో స్థానిక పంచాయితీ బోర్డువారు సభ్యత్వ పత్రాలు సమర్పించారు. బోర్డు అధ్యక్షులు, శ్రీ పీరప్పరెడ్డిగారు సభ్యత్వపత్రం చదివారు. తాలూకా కాంగ్రెస్, హిందీ విద్యాలయము వారుకూడా స్వాగతపత్రాలు సమర్పించారు. తర్వాత, కృతార్థులైన 40 మంది విద్యార్థులకు, మంత్రిగారు సర్టిఫికెట్లను బహూకరించారు. స్వాగత పత్రాలకు ప్రత్యుత్తరమిస్తూ తాలూకా ప్రజలు, నన్ను పొగడడం అదృష్ట మేనని, అట్టి అదృష్టమునకు కారకులు ప్రజలేనని చెప్పారు. తదుపరి మంత్రిగారు నేమకల్లు, చిప్పగిరి గ్రామములకు వెళ్లి పాయింటు ఇక్కడికి తిరిగి వచ్చి, హిందీ విద్యాలయం కార్యక్రమమును గ్రహించి తదనంతరం గృహసందర్శనమును మాని వేసుకొని, అదవానికి వెళ్లిపోయారు.

ఆదోనికి మంత్రి గౌ॥ హెచ్. సీతారామరెడ్డిగారి రాక

ఆదోని ఆగస్టు 8: మద్రాసు రెవిన్యూమంత్రి గౌ॥ హెచ్. సీతారామరెడ్డిగారు నిన్న పాయింత్రం యిచ్చటికి వచ్చారు. రహదారి బంగళాయందు మంత్రిగారికి పురప్రముఖులు స్వాగతమిచ్చారు.

6-30 గంటలకు మునిసిపల్ హైస్కూలు భవనంలో సభజరిగింది. శ్రీ వి. హనుమాన్ శింగనూరు మంత్రిగారికి పూలమాలలు వేసిరి.

మంత్రిగారు తమ ప్రసంగంలో యిటీవల ఇచ్చట జరిగిన మతికలహాల విషయం ప్రస్తావిస్తూ ఉభయపక్షముల వారూ శాంతియుతంగా ప్రవర్తించవలసిందని హెచ్చరించారు. ఉదయం రాయలసీమ మిల్సు కు దర్శించి అద్భుత తేనీటి విందుయందు పాల్గొని ఎరిగేర, మదిగేహళ్లు, కాకాళం కోట్లి గ్రామాలను పర్యటించుటకు తమ సిబ్బందితో వెళ్లారు. (స్వ. వి.)

తిండి కరువు తీర్చేది కాంగ్రెసు ఒక్కటే

బళ్లారిలో బొంబాయి మంత్రి ఎం. పి. పాటిల్ వుద్ఘాటన

బళ్లారి, ఆగస్టు 10: ఆహార సమస్యల వంటి పెద్ద సమస్యలను కాంగ్రెసువంటి పెద్ద సంస్థ తప్ప మరియేయితర రాజకీయ సంస్థా సమర్థనీయంగా పరిష్కరించలేదనే ఆశాభావాన్ని బొంబాయి ప్రభుత్వ వ్యవసాయశాఖా మంత్రి ఎం. పి. పాటిల్ గారు నిన్న నిక్కడ జరిగిన ఒక బహిరంగసభలో వెల్లడించారు. కాంగ్రెసు ఎన్నికల ప్రచారాన్ని ఆరంభిస్తూ పాటిల్ గారు, స్వాతంత్ర్యం సంపాదించిన 4 ఏండ్లలో భారత దేశం అనుభవించినంతటి కార్యక్రమాన్ని ప్రపంచ దేశాలలో ముగేదీ అనుభవ జరుపలేదని, 600 లకు పైగావున్న సంస్థానాలను విలీనం చేయటమనేది కాంగ్రెసు చేసిన పాటిలోకల్లా ఘనమైందని చెప్పారు. ప్రతిఒక్కరూ తమ తమ విధులను సరిగా నిర్వర్తించివుంటే తిండిబట్టల విషయంలో సమస్యలనేవే లేకపోయేవని, అటువంటిది యిప్పుడు యిది పెద్దసమస్యలుగా పరిణమించాయంటే అందుకు బాధ్యులు ప్రజలేనని అన్నారు. ఆ కారణంచేత యీ సమస్యల విషయంలో ప్రజలు ప్రభుత్వాన్ని తిప్పి పట్టరాదని విమర్శ చేశారు.

వ్యతిరేకపక్షాలు పుట్టుకరావటం సంతోషించవలసిందే అయినా, యీ పక్షాలకు నిర్దిష్టమైన రాజకీయ లక్ష్యాలనేవి లేకపోతే అవి సరిగా పని చేయలేవని హెచ్చరించారు.

హలోపేట

పాటిల్ గారు మంత్రి క్షేత్రం, తుంగభద్రా ప్రాజెక్టులను సందర్శించ తా 7 న యిక్కడకు వచ్చారు. పురపాలక సంఘంవారు మంత్రిగారికి స్వాగత పత్రం సమర్పించారు. కర్ణాటక ప్రాంతీయ కాంగ్రెసు అధ్యక్షుడు సుబ్బప్ప, పూర్వ అధ్యక్షుడు హుళ్కేరి రామారావు గార్లు కాంగ్రెసు ప్రభుత్వాలు యీ జిల్లాలోనే పాలించిన కార్య క్రమాలను వివరించారు. ఎన్నికలలో కాంగ్రెసుకే బలపరచవలసిందిగా ప్రజలను కోరారు. (స్వ. వి.)

నర్సారావుపేటకు మంత్రి చంద్రమౌళి గారిరాక

నర్సారావుపేట, ఆగస్టు 7: స్థానిక పరిపాలనశాఖమంత్రి కల్లూరి చంద్రమౌళిగారు పల్నాడు తాలూకా పర్యటన ముగించుకొని నిన్న సాయంకాలం యిక్కడకు వచ్చారు. ఎం. ఎల్. ఎ. కాసు బ్రహ్మానందరెడ్డిగారి యింట పానీయాలు సేవించి కారులో చిలకలూరి పేటకు బయల్దేరారు. విరివింట ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారు తదితర కాంగ్రెసు ప్రముఖులు పర్యటిస్తున్నారు.

జీప్ కాంట్రాక్టు వ్యవహారం

పార్లమెంటుకు దేశముఖ్ నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 9: 1950 లో రక్షణశాఖ కింద అయిన వ్యయాన్ని గురించిన ఆడిట్ రిపోర్టును అర్థికశాఖా మంత్రి చింతామణి దేశ్‌ముఖ్ గారు పార్లమెంటుకు ఈ వేళ నివేదించారు. రక్షణశాఖకు జీప్‌కార్లు సప్లయి చేసిందుకు బ్రిటన్‌లోని భారతీయ హైకమీషనర్ 1948 లో కొన్ని బ్రిటిష్ కంపెనీలకు కాంట్రాక్టు ఇవ్వడం జరిగింది. యీ కంపెనీలున్న తాహతు ఏమిటో కక్షిసామర్థ్యాలు ఏమిటో విచారించకుండా వేటికీ కాంట్రాక్టు ఇచ్చినట్లు కనిపిస్తుందనీ, యీ వ్యవహారం ఏ మాత్రమూ వ్యాపార పరిలో జరగలేదనీ, ప్రభుత్వాన్ని ఇందువల్ల చిక్కులకు అవకాశం గా దండగ పెట్టించడమే అయిందనీ ఆడిటర్లు అనివేదికలో వ్రాశారు. ఈ జీప్ కాంట్రాక్టు వ్యవహారంగురించి కిందటి బడ్జెటు సమావేశంలో పార్లమెంటులో జరిగిన రభస పాఠకులకు జ్ఞాపకం వుండవచ్చు.

ప్రభుత్వం ఉప్పువర్తకం చేసే ఉద్దేశ్యానికి స్వస్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 10: ప్రభుత్వం ఉప్పు వర్తకంచేసే ఉద్దేశాన్ని భారత ప్రభుత్వంవారు విడనాడారు. ప్రభుత్వంవారు ఉప్పువర్తకంచేయదలుచుకోనే విషయమునుగూర్చి భారతప్రభుత్వంవారు రాష్ట్రీయ ప్రభుత్వాల అభిప్రాయం కనుక్కొన్నారు. ఈ మూడవ పక్షం రాష్ట్రీయ ప్రభుత్వాలు ప్రతిఘటించడంవల్ల భారత ప్రభుత్వంవారు దానిని విడనాడారు.

ప్రభుత్వంవారు ఉప్పు వ్యాపారం చేసే పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికి అది ప్రయోజనకరమైన ఉత్పత్తిదార్లకు, వర్తకులకు అడ్డుగా వచ్చివుండేదికాదు.

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు ఎన్నికలు

పోటీలేని అభ్యర్థులు

తెనాలి, ఆగస్టు 8: ఈ క్రిందివారు ఆయా నియోజక వర్గాలలో పోటీ లేకుండా ఎన్నుకోబడినట్లు ఎన్నికోద్యోగి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య గారు తెలియ జేస్తున్నారు.

తిరువూరు తాలూకా: (జిల్లా కాంగ్రెసు) తుమికిపాడు చిరుమామిళ్ల సూర్యయ్య, గంపగూడెం సంతోషపురి నారాయణరావు. రెడ్డిగూడెం ఆరవల్లి పార్థసారథి స్వామి, చినుబండ మాచర్ల గోపాలంగారలు.

నందిగామ తాలూకా: (జిల్లా కాంగ్రెసు) మూగపరం కేశవ సామన్నదు, మున్నలూరుదాచులూరు రామయ్య, గొరవరం కేపాల బుచ్చి రామయ్యశ్రేష్ఠి, ముసగాల వంగవీటి అప్పయ్య, పెనగంచిప్రోలు పద్మనాభం సత్యనారాయణ, లింగగిరి కట్టోమూరి రామారావుగారు.

(నూజివీడు తాలూకా నుండి పోటీ లేకుండా ఎన్నికయినవారి పేర్లు 10 వ తేదీన పత్రికలో ప్రకటించాము-సం)

గన్నవరం తాలూకా: (జిల్లా కాంగ్రెసు) చోరగుడి పాటిబండ్ల రామకృష్ణారావు, కపిలేశ్వరపురం కొల్లిపర వెంకటేశ్వరరావు, పిరంకిలంకా తాతినేని వెంకట సుబ్బయ్య (దొర), లేళ్లపాలెం తియ్యగూరి పున్నారెడ్డి, పునుటూరు, దేవినేని రామకోటయ్య పుయ్యూరు కంతేటి వెంకట చలపతిరావుగార్లు.

విజయవాడ పట్టణం: (జిల్లా కాంగ్రెసు) 1 వ నియోజక వర్గం మరుపల్లి చిట్టి 3 వ నియోజక వర్గం పోతిన గణపతిరావు పాత్రుడు 8 వ నియోజక వర్గం కోయిలమూడి వెంకటసుబ్బయ్య, 6 వ నియోజక వర్గం బమ్మ వెంకటేశ్వర్లు 5 వ నియోజక వర్గం ఇకటూరి కోటేశ్వరరావు 6 వ నియోజక వర్గం నీరుకొండ రాజు సుబ్బారావు పంతులు గారలు.

శ్రీకాకుళం జిల్లా

పోటీలేకుండ 127 మంది అభ్యర్థుల ఎన్నిక

శ్రీకాకుళం, ఆగస్టు 8: ఈ జిల్లా కాంగ్రెస్ సభ్యుల స్థానములు 167॥ 127 స్థానములకు పోటీలేకుండగనే సభ్యులు ఎన్నుకోబడిరి. మిగత 40 స్థానములలో పార్వతీపురం తాలూకాలో 8 స్థానములకు మాత్రము నామినేషనులు దాఖలు కాలేదు. మిగిలిన 32 స్థానములకు వివిధ తాలూకాలలో 12వ తేదీని ఎన్నికలు జరుగును.

పాలకొండ 20 స్థానములకు ఎన్నికలు నిలిచి పోయినది.

పోలేపేట 8 స్థానములకు; పాతపట్నం 12 స్థానములకు; ధర్మపురం. 8 స్థానములకు; పర్లాకిమిడి 8 స్థానములకు; బరంపురం 6 స్థానములకు గుణపురం 7 స్థానములకు పోటీయే లేనందువల్ల యీ 6 తాలూకాలలో నిర్వయింపబడ్డ పూర్తి స్థానములకు అభ్యర్థులు పోటీలు లేకుండగనే ఎన్నికైనారు.

పోటీ లేకుండా ఎన్నికైన జిల్లా కాంగ్రెసు సభ్యులు

శ్రీకాకుళం తాలూకాను మెట్టజగన్నాధాచార్యులు, పసల జగ్గారాయుడు, యల్లాపంతుల వెంకటరమణ మూర్తి, సువ్వాడ నర్సింహప్పారావు, సింతు సూరయ్య, పల్లా రాములు, మద్ది లక్ష్మీనారాయణ, ఆడిక్కి వెంకటకృష్ణ మానుమంతరావు, త్రిపురాన మురారిరావు, తిమ్మసేని చిరంజీవరావు, త్రిపురాన రంగనాధరావు, పుల్లెల వెంకటరమణయ్య, పరాంకుశం బలరామదాసుగార్లు.

నర్సన్నపేటతాలూకా: పాట్నూరు స్వామిబాబు, కన్నేపల్లి సూర్యం జేయశర్మ, ఊర్జ కైరాగి, గురుబిల్లి అప్పారావు, పసల నారాయణ, పోలాకి సూర్యనారాయణ, రఘుపాత్రుని లక్ష్మణమూర్తి, బమ్మిడి శ్రీరామములనాయుడు, తర్ర బప్పయ్యగార్లు.

టెక్కలి తాలూకా: పోతినపల్లి నీలయ్య, జక్కులపూడి చిన్నవెంకటరంగారావు, ప్రభా రామకృష్ణమూర్తి కన్నేపల్లి అప్పారావు, కొమన్న పాత్రో, మంత్రాల జగన్నాధం, పిన్నా పరయ్య, టంకాల వెంకటరాజు, కొర్ల వెంకటరావు చౌదరి, కొక్కం లక్ష్మీనర్సింహం, మలిపెద్ది కృష్ణమూర్తి, కొత్తి రామమూర్తి, రత్నాల రామచంద్రరావు, పుక్కిళ్ల శాస్త్రియ్యగార్లు.

పోలేపేట తాలూకా: కలంచాళం కృష్ణమూర్తి పాపా వీరభద్రరావు, గోడా నర్సింహంపంతులు, దుర్గుమంతి, దాసన్న పట్నాయకు, కొత్తపల్లి నర్సయ్య, వడ్డి విశ్వనాధరావు, కొరకల సూర్యనారాయణ, శిష్టు పోలి నాయుడు గార్లు.

పార్వతీపురం తాలూకా - బంటుపల్లి సుంపస్వామి, విజ్జపు భాస్కరరావు, బుగత జగన్నాధం, మంతెన సత్యనారాయణ, దారపురెడ్డి బలరామస్వామినాయుడు, పోతుల సన్నయ్య, బొండి రామమూర్తి, నీరసతి విటినాయుడు, పల్ల సూర్యనారాయణ, సుంప స్వామినాయుడు, జామి సుందరాధంగార్లు.

పర్లాకిమిడి తాలూకా:- మల్లారెడ్డి సింహాద్రి, కొయిమారు కామేశ్వరరావు, ఎరుకోట కృష్ణమూర్తిగార్లు.

గుమ్మిపురం తాలూకా:- కొల్లూరు కృష్ణమూర్తి, మజ్జి పురుషోత్తం, నారాయణ నర్సయ్య, బొద్దాన ముసలి నెహరా, అతుకూరి జగ్గారావు, తింగుడు పరయ్య, మండపల్లి లక్ష్మణమూర్తిగార్లు.

పాతిపట్నం తాలూకా-అంధవరపు లక్ష్మణమూర్తి, హిల్లంశెట్టి పాంబమూర్తి, అంధవరపు కృష్ణారావు, టంకాల సత్యనారాయణ, గొర్లి నీలమణి, ప్రభా యజ్ఞేశ్వర శాస్త్రి, తొత్తిడి రంగనాయకులు, గరిమెళ్ళ వెంకటరమణమూర్తి, తూలుకు తిమ్మన్న జగాతి రఘురాము చౌదరి, మల్లారెడ్డి సత్యనారాయణ దొరగార్లు.

ఇచ్చాపురం తాలూకా: చెందాళం వెంకట జగన్నాధరావు, కాలక జగ్గారావు, అప్పడు పాపారెన్నారు అప్పరాజు, తిక్కల రామస్వామిగార్లు.

ఛత్రపురం తాలూకా: పాకివాటి నారాయణరావు మెంపలి కంటి సుందరరావు, అప్పికట్ల సూర్యనారాయణగార్లు.

బరంపురం తాలూకా: బాళిరామకృష్ణారావు, మూరూరి వెంకటరమణారావు, పరదాళ్ళ నారాయణ, గాదె నారాయణమూర్తి బోడపాటి సత్యనారాయణగార్లు.

బొబ్బిలి తాలూకా: చెపర సూర్యనారాయణ, కోరాడ అప్పలనాయుడు పాలూరు పాపారావు, తిట్టిశోట సత్యనారాయణ, బొంగు చిన్నికృష్ణనాయుడు, కోటకింపిన వెంకటరావు, మదుసూరు జగన్నాధరావు, ఆలోచుల అప్పలస్వామి, కొల్లి వెంకటనాయుడు, కుండా వెంకటప్పయ్య, పోలాస్వామినాయుడు, మద్యా స్వామినాయుడు, దుర్తల వెంకటనాయుడు, కోరాడ నర్సన్న మూర్తునారాయణ గొర్లమ పులి నాయుడు పూడి అప్పలస్వామి ముద్దంశెట్టి జగన్నాధయ్య, వంగపండు వెంకటప్ప నాయుడు, మరదా కృష్ణనాయుడు, చిన్నప్పనాయుడు, జమ్ముల గణేశనాయుడుగార్లు. చీపురుపల్లి తాలూకా పప్పల కృష్ణమూర్తి బాంద్రంగి చిట్టిశన్నారావు, వెంకా అ